


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 3 జూలై 2025 15 పేజీలు




# మంత్రి వర్యా..
# మా గోడు వినరూ..



- ఒంటికైనా రెంటికైనా గుక్క పట్టాల్సిందే.
- అధికారులు వస్తున్నారు పోతున్నారు
- ఎన్ని రోజులు ఈ నరక యాతన.
- మరుగుదొడ్లు నిర్మించాలని విద్యార్థుల వినతి

సూర్య,రాయికల్

మంత్రివర్యులు మా గ్రామ పాఠశాల అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉంది, మరుగుదొడ్లు సరిపడా లేక నరకయాతన అనుభవిస్తున్నాము.చదువుకోవాలని ఆశ, ఏదో సాధించాలనే తాపత్రయం ఉన్న, మేము పట్టుదల వదలకుండా, మేము మూడు గ్రామాల నుండి వచ్చి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాం. కానీ మౌలిక వసతులు కరువై, మా పాఠశాలలో విద్యార్థుల ఒదరం ఇబ్బందులు పడుతున్నాం. మీరైనా దయవుంచి మా పాఠశాలకు అభివృద్ధికి పాటు పడాలని రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆవేదనతో వేడుకుంటున్న వైనంపై కథనం ఇది. 2లో

### కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి

## ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నాం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- బాలబాలికలతో ఆత్మీయ సమావేశం



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఏడుగురు బాల బాలికలకు పిఎం కేర్ ద్వారా మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సాయం అందజేస్తోంది. 18 సంవత్స రాల వయసు నిండేసరికి 10 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమవుతాయి. జిల్లాలో కోవిడ్ (మిగతా 2లో)

### మౌలిక వసతులు కల్పించడం

## ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సూర్య, వేములవాడ

ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలో 24,25,26,27 వార్డుల్లో పలు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్, పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ బుధవారం ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం హయంలో పడవు పడ్డా పనులను పూర్తి చేస్తున్నామని, వివిధ వార్డులలో పేరుకుపోయిన సమ స్యలను పరిష్క రించుకుంటూ ముందుకు పోతున్నా మన్నారు. రేవంత్ రెడ్డి నాయత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని తెలి పారు.పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, పేదలకు దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సన్నం (మిగతా 2లో)



### ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొని

## ఇద్దరు యువకుల మృతి





సూర్య కొడిమ్యాల

కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామ శివారులో అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఒక ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు (మిగతా 2లో)

# మంత్రి వర్యా.. మా గోడు వినరూ..

**సూర్య,రాయికల్**

మండలం లోని ఆలూరు గ్రామ ఉన్నత పాఠశాల లో ఉన్నత ఉన్నత విద్య అభ్యసించడానికి చుట్టుపక్క గ్రామాలైన వీరాపూర్, రాజనగర్, రాజనగర్ తండా, ఆలూరు గ్రామ విద్యార్థులు వస్తారు.కాగా ఇట్టి పాఠశాలల్లో దాదాపు 95 మంది విద్యార్థులు విద్యాను అభ్యసిస్తున్నారు. కాగా వీరికి సరిపడా మరుగుదొడ్లు లేకపోవ డంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో నెలకొన్న మరుగుదొడ్ల సమస్య పట్ల మండల జిల్లా స్థాయి అధికారులకు పత్రికల ద్వారా తెలిపినప్పటికీ తమను పట్టించుకునే నాధుడే కరువయ్యారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందనే లక్ష్యంతో తమ పిల్లలను పాఠశాలకు పంపితే కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు పంపించలేని స్థితిలో తమ పిల్లలను గ్రామ ఉన్నత పాఠశాలకు పంపుతున్నా మని,కానీ ఒంటికైనా రెంటికైనా వెళ్లాలంటే తమ పిల్లలు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా మారా యని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వార్తా కథనాలతో స్పందించిన జిల్లా అధికారులు పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ,వాటిని ఆచరణలో అమలు



చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదం డ్రులను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, తల్లి దండ్రులు రోడ్డెక్కితే తప్ప అధికారులు స్పందిం చారా అంటూ ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రివర్యులు, ప్రజాప్రతిని ధులు, ఉన్నత అధికారులు స్పందించి తమ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతున్నారు.

# సహకార విద్యుత్ సరఫరా రంగంలో సెస్ నంబర్ వన్

**-సెస్ అభివృద్ధిపై మీడియా సమావేశంలో చైర్మన్ చిక్కాల రామారావు**

**- సంస్థ అభివృద్ధికి తమ పాలకవర్గంలో కృషి**

**- సరిపడా లేని సబ్ స్టేషన్లు, ఉద్యోగుల కొరత ఉన్నా ఇబ్బందులను అధిగమిస్తున్నాం**

**- పవర్లూమ్ పరిశ్రమ అభివృద్ధికి తమ సహకారం ఉంటుంది**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

264 గ్రామాలలో నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తూ సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ(సెస్) ఒక "డిస్కం" లా రూపాంత ^రం చెంది దేశంలోనే ఉత్తమ సేవలతో నంబర్ వన్ గా నిలిచిందని సంస్థ చైర్మన్ చిక్కాల రామారావు వెల్లడించారు. సరిపోయేంత విద్యుత్ సబ్ స్టేషన్లు, సిబ్బంది లేకున్నప్పటికీ అభివృద్ధిలో ముందుకు దూసుకెళుతున్న నేపథ్యంలో బుధవారం సిరిసిల్ల సెస్ సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సెస్ అభివృద్ధి కార్యక్రమాలపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావు వివరాలు అందించారు. దేశంలోని ఆరు రాష్ట్రాలలో ఉన్న విద్యుత్ సరఫరా సహకార సంఘాలలో కెల్లా తెలంగా ణలోని సిరిసిల్ల సెస్ ఎన్పీడీసీఎల్ కంటే 100 శాతం నాణ్యమైన విద్యుత్తుతో మెరుగైన సేవలు అందిస్తున్నదన్నారు. 2023 జనవరి 10వ తేదీన తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టగా అప్పటికి కేవలం 14 కోట్ల విద్యుత్ డిమాండ్ మాత్రమే ఉండేదని, దానిని 22 కోట్ల మేరకు పెంచామన్నారు.రెవెన్యూ వసూలు కూడా 18 కోట్లకు పెంచామని, అయినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో ముందుకు వెళ్లాల్సి ఉందని వెల్లడించారు. వినియోగదారులు కోరిన విధంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి కొత్త ట్రాన్స్ఫార్మర్లు, కండక్టర్లు, పోల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. లైన్ లాస్ తగ్గించడానికి చర్యలు చేపట్టామని, వినియోగదారులకు ఇబ్బందులు తొలగించడానికి ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రతి కొనుగోలు ఈ టెండర్ ద్వారానే చేపడు తున్నామని, ఇందులో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేదన్నారు. వేములవాడ పరిధిలో మల్లారం, కొండగట్టు, నిమ్మ పెల్లి, సిరిసిల్ల మొదలైన నాలుగు వైపుల నుండి లైన్లు వేసి 24



గంటల పాటు జిల్లా కేంద్రంలో విద్యుత్ సరఫరా అందిస్తున్నామ న్నారు. సిరిసిల్ల పట్టణంలో టెక్స్టైల్ పరిశ్రమల కారణంగా విద్యుత్తు డిమాండ్ అధికంగా పెరిగిందని,ఇందుకోసం ఎన్పీడీసీఎల్ కు పట్టణ ంలో సుభాష్ నగర్, శాంతినగర్, కొత్త బైపాస్ వద్ద మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామన్నారు. వీటికి మరో 132 కెవి సబ్ స్టేషన్ కూడా అవసరమన్నారు. ఇది మంజూరు అయితే సిరిసిల్ల పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండబోదని స్పష్టం చేశారు. సిరిసిల్లలో రెండు సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని, భూమి కోసం ప్రభుత్వం వద్ద ప్రయత్నాలు కొనసాగిస్తున్నామ న్నారు. రెవెన్యూ శాఖ భూమి ఇస్తే నాలుగు నెలల్లో సబ్ స్టేషన్ ఏర్పాటు అవుతుందన్నారు. గతంలో 36 సబ్ స్టేషన్ లు మాత్రమే ఉండగా పదేళ్లలో 85 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నా రు.ప్రస్తుతం సెస్ సంస్థకు 132 కెవి సబ్ స్టేషన్లు ఎనిమిది అవసరం ఉండగా కేవలం ఆరు మాత్రమే ఉన్నాయన్నారు. నేతన్నల అభివృద్ధి కోసం వారిలో ఒకడినై కాటేజ్ ఇండస్ట్రీ కింద పది హెచ్ ఫీ లకే విద్యుత్ సరఫరా పరిమితి ఉండగా దానిని 25 హెచ్ పీ లకు పెంచుతూ ఆర్ ఈ సి ద్వారా కృషి చేశామన్నారు. పవర్లూమ్ రంగానికి, ఎస్ఎస్ఐ యూనిట్లకు అన్ని విధాల అండగా ఉంటానని, నేతన్నలకు తాను వ్యతిరేకం కాదని వీరిలో ఒకడిగా ఉంటూ వీరి కోసం కడదాకా శ్రమిస్తానని, పరిశ్రమకు అండగా ఉంటానని చైర్మన్ చుక్కాల రామారావు వెల్లడించారు. పదవి విరమణ పొందిన సెస్ ఉద్యోగులకు ఆర్ఈసి సర్కులర్ జారీ మేరకు వారికి మెడికల్ రియంబర్స్మెంట్ ఇవ్వలేకపో ^యామని, అది ఆగిపోవడంలో మా ప్రమేయం లేదన్నారు. ఇందులో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు. ఈ సంస్థ మన అందరిదని, తమ పాలకవర్గంపై అందరూ సహకరిస్తేనే సంస్థ ముందుకు సాగుతుందన్నారు. దీనిని కాపాడుక ^నే బాధ్యత ఉద్యోగులతో పాటు అందరిపై ఉందన్నారు. తాము విద్యుత్తును కొనుగోలు చేసి వినియోగదారులకు సరఫరా చేస్తామని, ఇందులో రెవెన్యూ వసూలు బాగుంటేనే సంస్థ మనుగడ సాగుతుందన్నారు. ఉత్తమ సేవల కోసం గత రెండున్నర సంవత్సరాలుగా మంచి నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ డిమాండ్ 35 కోట్లు సాధించాలని ఇందులో 30 కోట్ల మేర వసూళ్లు రాబట్టాలని ఆకాంక్షతో సాగుతునా ్నమన్నారు. తాము తమ పదవి కాలంలో ఎవరిని నియామకాలు చేయలేదన్నారు. అది తమ పరిధిలో లేదన్నారు. 150 మంది హెల్పర్లలో 40 మంది మేరకు అనారోగ్యాలు, కేసులు, ఇతరత్రా కారణాలవల్ల కేవలం 100 మంది మాత్రమే పనిచేస్తున్నారని, ఇందువల్లే ఇబ్బం దులు ఏర్పడుతున్నాయన్నారు. సంస్థ పై ఆర్థిక భారం పడకుండా ఉండడానికి ఎండి, ఏడీలను డిప్యూటేషన్ లపై తెచ్చుకున్నారన్నారు. సంస్థ ఉద్యోగులు మారాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం కోసం అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, ఆ మార్పు దిశగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్లు దార్నం లక్ష్మీనారాయణ, వరుస కృష్ణహరి, రేగులపాటి హరిచరణ్ రావు, గొరీనేని నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు యువకుల మృతి

(మొదటి పేజి తరువాయి)

అతివేగంగా వెళ్తూ నలగొండ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొనగా ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు.పోలీసులు అట్టి మృతుల యొక్క వివరాలు తెలుసుకోగా జడ గణేష్ s/o సోమయ్య, 22 సంవత్సరలు , దయ్యాల రాజు s/o మల్లేశం 25 సంవత్సరాలు ఇద్దరు కూడా మల్యాల గ్రామానికి చెందిన వ్యక్తులుగా తెలిసినది. ఇట్టి విషయమై కొడిమ్యాల ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

# మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభం చేసాం అన్నారు.రైతన్నల, నేతన్నల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, మొన్నటి రోజున గతంలో రైతులకు రుణమాఫీ చేసిన విధంగా నేతన్నలకు రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.చేనేత కార్మికులు తీసుకున్న ఋణాలు మాఫీ చేశామని, వేములవాడ పట్టణం చేనేతకు ఒక క్లస్టర్ గా ఉందన్నారు.నేతన్నలు సుదీర్ఘకాలంగా ఎదురుచూసిన యారాన్ డిపో మంజూరు చేయడం జరిగిందన్నారు.90 శాతం సబ్సిడీపై యరాన్ పంపిణి చేస్తున్నామని, నేతన్నలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా చేస్తుందని,రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్ల వెడెల్పు చేస్తున్నామని తెలిపారు.మూల వాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు అందించే సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతా మన్నారు.గతంలో ముఖ్యమంత్రి , 8 మంది మంత్రుల సమక్షంలో 1000 కోట్లతో వేములవాడ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఎన్నికలప్పుడు చెప్పినట్లుగా మీ మధ్యలో ఉంటున్నమన్నారు. రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ కు అండగా నిలవాలని కోరారు.



# కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)

కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన ఏడుగురు పిల్లలలో నలుగురికి 18 సంవత్సరాల నిండినందున వీరితో కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అనాధ బాలబాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కుకోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లల సమస్యలను అడిగి తెలుసుకొని ఏం చదువుకోవాలన్నా ప్రభుత్వ సంస్థల్లో అడ్మిషన్లు ఇప్పిస్తామని సూచించారు. పిల్లలకు వారసత్వంగా వచ్చే ఆస్తు లను వారికి సంక్రమించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పీఎం కేర్ ద్వారా జమ చేసిన సొమ్మును విద్యా అవసరాలకు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకు పాస్ బుక్, ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ పిల్లల్లో ఒకరు మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాలలో చదువు తుండగా మరో విద్యార్థినికి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిడబ్ల్యూఓ సబిత, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, పిఓలు తిరుపతి, శాంత, ఎల్సిపిఓ రాజు పాల్గొన్నారు.

# నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య తంగళ్ళపల్లి**

జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు పకడ్బం దీ చర్యలు తీసుకో వాలని కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగ ళ్ళపల్లి మండలం దేశాయిపల్లి




కొత్తచెరువు,కట్ట పరిసరాలను బుధవారం ఉదయం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు.స్థానిక నక్కవాగు నుంచి దేశాయిపల్లి కొత్తచెరువులోకి వచ్చే ఫీడర్ చానల్ లో డీ సిల్టింగ్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ కిషోర్, డివిజన్-7 ఈ.ఈ.ప్రశాంత్,డీ.ఈ.ఈ. సత్యనారాయణ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు మంజూరు**
**- కోనరావుపేట మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్, సీఎం సహాయానిధి చెక్కుల పంపిణి**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

ప్రజలందరి సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైనా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అయన అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోనరావుపేట మండలం లో వివిధ గ్రామాలకు చెందిన 64 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు, పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సీఎం సహాయానిధి దరఖాస్తు చేసుకున్న 50 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.పేద ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. ప్రతీ నెలా 6 వేల కోట్లు అప్పులకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూ, నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడో రోజు నుండీ మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ సుమారు 1 కోటి 50 లక్షల మహిళ తల్లులు ప్రయాణాలు చేస్తే సుమారు 6 వేల కోట్లు ఆర్టీసీ కి చెల్లించామని తెలిపారు.రాష్ట్రంలో 500 రూపాయలకే ఉచిత సిలిండర్,2 లక్షల రుణమాఫీ, రైతూ భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల చెల్లించడం జరిగిందన్నారు.పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని కొన



రావుపేట మండల పరిధిలో సుమారు 3000 వేల వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.

**- పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లు**

పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..మండల పరిధి లోని అన్ని గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసి వారికి 5 లక్ష లు, ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మొదటి విడుతలో ఇల్లు రాని వారికి మరో విడుతాలో ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు.. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించవద్దని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రభుత్వ విప్ సూచించారు.త్వరలోనే కోనరావుపేట మండల పరిధిలోని బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మల్కపేట రిజర్వాయర్ నుండి ఎల్లారెడ్డిపేట మండలం వరకు నీటిని విడుదల చేయడం జరిగిందనీ, త్వరలోనే ఎడమ కాలువ కోసం భూసేకరణ చేపడతామని తెలిపారు.రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కారుకు అండగా ఉండాలని ప్రజలకు పిలపునిచ్చారు.

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, రోడ్డును పరిశీలించిన ప్రభుత్వ విప్**

కోనరావుపేట మండల పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్తన్నపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.. లబ్ధిదారులతో కాసేపు మాట్లాడారు.లబ్ధిదారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల సంతోషంగా ఉందని ఇల్లు కట్టుకునే అడుగుజాగా ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చినట్లు తెలిపారు.

**- రోడ్డు పరిశీలన**

ఇటీవల ఎంఎంఆర్ గ్రాంట్ కింద వేములవాడ నంది కమాన్ నుండి నాగారం వరకు 1 కోటి 50 లక్షలతో ఇటీవల నిర్మించిన రోడ్డును విప్ పరిశీలించారు. మిగిలిపోయిన 60 మీటర్ల రోడ్డును త్వరలోనే పూర్తి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం, వెంకన్న గౌడ్, నాగరాజు, రామచంద్రం గౌడ్, పాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, బైరగోని నందు గౌడ్,గొట్టె రుక్మిణి, పల్లె రవీందర్ రెడ్డి, వీరవేని తిరుపతి యాదవ్, రాస రవీందర్ రెడ్డి,బొర్ర రవీందర్, పాకాల వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశాడ మాసంలో గోరింటాకుతో ఆరోగ్యం

**- జడ్పి హై స్కూల్లో విద్యార్థుల సంబరాలు**

**సూర్య, ఇల్లంతకుంట**



ఆశాడ మాసంలో స్వచ్ఛమైన గోరింటాకులు వేసుకుంటే ఆరోగ్యానికి బావుంటురని ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రేమలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'గోరింటాకు (మెహంది) సంబరాలు విద్యార్థిణిలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ ఆషాడమాసంలో ఎక్కువగా ఆడపిల్లలు, మహిళలు అందరూ గోరింటాకును ఇష్టంగా పెట్టుకుంటారని,గోరింటాకు చల్లదనానికి, ఆరోగ్యానికి మంచిదని, కేవలం చేతులకే కాకుండా, నెరిసిన తెల్లవెంట్రు కలకు కూడ ఉపయోగపడుతుందని, స్వచ్ఛమైన గోరింటాకు (మైదాకు)ను వాడాలని కోన్‌లను, ఇతర రసాయన పదార్థాలతో చేసినవి వాడోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, సునిత, కవిత,స్వప్న, సరిత, సుజాతాదేవి,వి. మహేశ్చంద్ర, రమణారెడ్డి, ప్రదీప్ రెడ్డి,పి. అనిల్ కుమార్, సి హెచ్.సంపత్ రావు, ఎన్ సత్తయ్య, ఫయాజ్ అహ్మద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మకు బోనాలు

**సూర్య రుద్రంగి**



వర్షాలు సంమృద్ధిగా కురువాలని రుద్రంగి మండల కేంద్రంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించి పోచమ్మకు నైవేద్యం సమర్పించా రు. ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల్లతో సంఘ సభ్యులు, యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు.మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురిసి పడి, పశు సంపదతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పోచమ్మకు నైవే ద్యం, ఓడి బియ్యం సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గట్ల మీనయ్య, ప్రకాష్, శ్యామ్, రాజు, రవి, లక్ష్మీనర్సయ్య, సాగర్, ప్రదీప్, విజయ్, రాహుల్, అఖిల్, యువకులు, మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఏరువాక..





మండలంలో ఏరువాక పనులు జోరందుకన్నాయి.తొలుకరి జల్లుతో తడిసిన భూముల్లో పంటల సాగుకు రైతులు సమయత్తమయ్యారు.దుక్కులు దున్నేందుకు ట్రాక్టర్లతో పొలాల బాటపట్టారు.ముస్తాబాద్ మండలం, పరిసర గ్రామాలలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.

**- సూర్య రిపోర్టర్**
**ముస్తాబాద్**

## ఆది కార్తీక్ జన్మదిన వేడుకలు

**- అంగన్వాడి కేంద్రాలలో స్లేట్ల పంపిణీ**

**సూర్య, వేములవాడ**




వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు ఆది కార్తీక్ జన్మదినం సందర్భంగా మారుపాక గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలలో కాంగ్రెస్ నాయకుడు మైలారం రాము చిన్నపిల్లలకు 30 పలకలు బహూకరించి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కార్తీక్ భవిష్యత్తు బాగుండాలని, ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## గంభీరావుపేట ఎస్ ఐకి సన్మానం...


**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేరెళ్ల రమాకాంత్‌ను సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ రావు బిఆర్ఎస్ నాయకులతో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేణి వెంకట్ యాదవ్,మాజీ ఎంపీటీసీలు గోగు లింగం యాదవ్ ఎగదండి స్వామి నాయకులు భార ధనరాజ్, వహిద్‌లు ఉన్నారు.

## కంది విత్తనాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ..

**సూర్య బోయినపల్లి**



ఆహార భద్రత పథకం కింద బోయినిపల్లి మండలంలో పప్పు ధాన్యల విస్తీర్ణం పెంచేందుకు గాను కంది విత్తనాలు చిరు సంచుల రూపంలో 4 కేజీల బ్యాగులు 23 కేటాయించడం జరిగింది. ఈ విత్తనాలను చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, మండల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు జోగినిపల్లి వెంకట రామ రావు, ముదిగంటి సురేందర్ రెడ్డి, వేసిరెడ్డి దుర్గా రెడ్డి, కూస రవీందర్, వన్నెల రమణ రెడ్డి,బి.మహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ నుండి మండల వ్యవసాయ అధికారి కె ప్రణీత, ఏఈఓలు రవళి, రజిత, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### త్రిశక్తి మాత దేవాలయంలో

# వారాహి మాత అమ్మవారికి లక్ష పుష్పార్చన

**సూర్య కోరుట్ల టౌన్**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవ దుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాతకు మంగళవారం రాత్రి లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు.వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని,కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు.ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు జరుపుకుంటారు.వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన



కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు.ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.దసరా నవరాత్రులకు,వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని,ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని,వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం,దీపం,నైవేద్యం అభిషేకం హెూమం ఉంటాయని,సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్,కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్,లక్కంపల్లి విజయ్,నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం,చింతకింది సత్యనారాయణ,కార్తీక్,ప్రవీణ్,రాము,కళ్యాణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ నుండి జగిత్యాలకు చేరిన మృతదేహం

**సూర్య జగిత్యాల అర్బన్**

జిల్లా కేంద్రానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) ఉపాధి నిమిత్తం ఇజ్రాయిల్ గల్ఫ్ దేశానికి వెళ్లాడు. విధులు నిర్వర్తిసుండగా గత జూన్ నెల గుండెపోటుతో మరణించాడు. మృతదేహం జగిత్యాల పట్టణానికి తరలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్ఆర్ఐ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రయత్నాలు చేసి కుటుంబ సభ్యులకు రవీందర్ గౌడ్ మృతదేహాన్నిని బుధవారం అప్పగించారు.జగిత్యాల తాజా మాజీ చైర్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దగ్గరుండి సంబంధిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్



చైర్మన్ మంద భీంరెడ్డితో మాట్లాడి ఏర్ కార్గో వద్ద రవీందర్ శవపేటిక స్వగృహంకు పంపించడం జరిగింది, మృతుడి బంధువులు ముష్కం కాళీకృష్ణ, భూమయ్య, అంబటి ధీరజ్ గౌడ్‌లు వెంట ఉన్నారు. కాగా మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, ఒక్క కూతురు, కొడుకు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అంతిమ యాత్రలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా పథకం ఎందరికో ఉపయోగపడిందని అన్నారు. ఇజ్రాయిల్, మలేసియా, సింగపూర్ తదితర దేశాల్లో మృతిచెందిన వారికి కూడా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆమె కోరారు.

## వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్**

**సూర్య మెట్‌పల్లి**



పాఠశాలలను వ్యాపారకేంద్రలుగా మార్చిన ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ కొండ రమేష్ అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేసి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు, పెన్నులు, బూట్లు విద్యార్థులకు కావలసిన వస్తువులు పాఠశాలలో విక్ర యిస్తూ విద్యను వ్యాపార సంస్థలుగా మార్చాయని ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దుబ్బ రాజన్న ఆలయాన్ని దర్శించుకున్న డిఆర్డిఓ పీడీ

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయాన్ని జగిత్యాల జిల్లా డిఆర్డిఏ పిడి రఘువరన్ దంపతులు దర్శి ంచుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆలయ పండితులు రఘువరన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు చేసి శాలువా కప్పి, స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు మధు, ఆలయ అధికారి రజినీకాంత్, సారంగాపూర్ మండల టెక్నికల్ అసిస్టెంట్ శివకుమార్ ఉన్నారు.

## కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని రాంబజార్ రోడ్‌లో కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ బుధవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రారంభించారు. షాపింగ్ మాల్ యాజమాన్యం కొత్త మోహన్ కుటుంబ సభ్యులకు జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ గాజుల రాజేందర్, మునిందర్, కాంగ్రెస్ నాయకులు కమటాల శ్రీనివాస్, జిల్లా గంగాధర్, ప్రకాష్ యువజన నాయకులు రఘువీర్ గౌడ్, గుండ మధు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన జిల్లా కో ఆర్డినేటర్ అనుపమకు సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో పనిచేస్తూ పెద్దపల్లి జిల్లా బదిలీపై వెళ్లిన జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ నమిలకొండ అనుపమను పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. ఒకసారి వాడి పారేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించొద్దని ప్రజలకు సూచించారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు. రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడొద్దని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, జవాన్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కోరుట్ల రూరల్**



ఐలాపూర్ గ్రామ శివారులో మైలారం రాజగోపాల్ 52, బెస్త కులానికి చెందిన రాజగోపాల్ అనారోగ్య కారణాలతో బాధపడుతూ కుటుంబ సభ్యులకు బారం కాకూడదని చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడని ఎసై శ్రీకాంత్, తెలిపారు. శవ పంచనామ అనంతరం పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు కుర్చీలు బహుకరణ

**సూర్య ధర్మపురి**



పట్టణ కేంద్రంలోని న్యూ హరిజన వాడ అంగన్వాడి కేంద్రం పిల్లలకు ధర్మపురి వాస్తవ్యులు, వేద పండితుడు నారంభట్ల ప్రశాంత్ శర్మ బుధవారం రూ.5 వేల విలువగల కుర్చీలను బహుకరించారు. తన పెద్దమ్మ స్వర్గీయ బలిజపల్లి విజయమ్మ జ్ఞాపకార్థం పిల్లలకు కుర్చీలు బహుకరించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనక తార, ఉపాధ్యాయులు రొట్టె సరిత, మ్యాన సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ కుసుమ, అంగన్వాడి టీచర్ మాధవి లత, ఆయా మల్లమ్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని బోర్న పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పు లక్ష్మణ్ తండ్రి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, గుడిపల్లి ఆంజనేయులు, మహేందర్ గౌడ్, మంద రమేష్, రాగుల సత్యం, మాల్యాల జలపతి, ఆత్రం మధుకర్, కాశిరాం, పాదం రాజు, మాల్యాల మల్లారెడ్డి, శ్రీనివాస్, బంద రమేష్, బోదాస్ జలపతి, మల్లయ్య గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచితస్థానం

### - ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింతగా బలోపేతం చేయండి

### - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

పదేళ్ల పాటు ఎన్నో అవమానాలు, కష్టాలు, నష్టాలు ఎదుర్కొంటూ తనతో పాటు ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలుపేతానికి కృషి చేయడమే కాకుండా తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు కచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తానని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఎన్టీపీసీ లోని శ్రీమయి కన్వెన్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, సంగీతం శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ నిర్లక్ష్యం, వైఫల్యం, అసమర్థత కారణంగా తెలంగాణ ప్రజలు అరిగోస పడ్డారని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అందడం జరుగుతుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇంకా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరే విధంగా చూడాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుండె



ల్లో పెట్టుకొని చూసుకుంటానని, తనకు వెన్నుపోటు పొడిచిన వారిని కూడా క్షమించే గుణం తనకు ఉందని, వారిలాగా పార్టీకి నష్టం చేసే పనులు చేయనని చెప్పారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన తాను అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని, చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఈ విధంగా అభివృద్ధి చేశారు అనే విధంగా ప్రజలు మాట్లాడుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని మరో మారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన, రంగు మారిన వడ్లను కూడా కొనుగోలు చేపించడం జరిగిందిని చెప్పారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్‌లలో, గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని రాజ్ ఠాగూర్ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటకి, గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడిగే దమ్ము ధైర్యం ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడికి కార్యకర్తకే ఉంది అని తేల్చి చెప్పారు. గతంలో కష్టపడ్డాం.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాం... మళ్లీ పార్టీలో చిచ్చులు పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి న్యాయం జరుగుతుందని, ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని మరో మరో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. గట్ల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, మండల అధ్యక్షులు పెంద్రు హనుమాన్ రెడ్డి, కె.శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాల్వ లింగ స్వామి, కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగయ్య తదితరులతోపాటు కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధం సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల పట్టణాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, త్రాగు నీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూలు, వన్ మహోత్సవం సంబంధిత అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి రోజూ త్రాగు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య పనులను రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని, రోడ్డు మీద చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి రోజూ ఉదయం



పారిశుధ్య కార్మికుల పని తీరు మున్సిపల్ అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై నెలాఖరు వరకు సుల్తానాబాద్ పట్టణంలో డంప్ యార్డ్ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో పని చేయని పారిశుధ్య కాంట్రాక్టర్‌లను తొలగించాలని అన్నారు. రోడ్లపై చిత్త వేయకుండా వాణిజ్య వ్యాపారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జూలై 15 నాటికి రోడ్డుపై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకూడదని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా మేయింటేన్ చేయాలని అన్నారు. మార్కెట్, పెట్రోల్ బంక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఉండాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలో చెత్త వేస్తే భారీ జరిమానా విధించాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చివేయాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద పట్టణాలలో గ్రీనరి పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 2 మీటర్ల కంటే ఎత్తైన మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డ్ కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.మురికి కాల్వలో చెత్త వేసే వారిని గుర్తించేందుకు వార్డు అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ యంత్రాంగంతో సహకరించకుండా అపరిశుభ్రత వ్యాప్తి చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పట్టణాలలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు జర్గడానికి వీలు లేదని, మన అనుమతులకు లోబడి నిర్మాణాలు జరుగుతున్నాయో లేదో రెగ్యులర్‌గా చెక్ చేయాలని అన్నారు. పట్టణాలలోని రెసిడెన్షియల్ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనవసరమైన చెత్త ఉండకుండా చూడాలని అన్నారు.పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించి పట్టణంలో 300 ఇండ్లలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు లక్ష్యంగా పని చేయాలని అన్నారు. పాఠశాలలు, హస్టల్స్ లో కూడా సోలార్ ప్యానెల్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**సూర్య పెద్దపల్లి**

ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీ కోసం జూలై 8న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్,1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జూలై 8న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్‌తో హాజరు కావాలని, జనరల్ సర్జరీ గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్స్ నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని, ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా పేర్కొన్నారు.

## మంథని గ్రంథాలయాన్ని పరిశీలించిన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్

**సూర్య మంథని**



బుధవారం రోజు మంథని పట్టణం లోని శాఖ గ్రంథాల యాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో వాటర్ బోర్వెల్, మోటార్, రేకల్ షెడ్, సుమారు పది లక్షల నిధులతో పనులు చేపట్టబోతున్నారు. త్వరలోనే మంథని గ్రంథాలయ భవనాన్ని జిల్లాలోనే అతి సున్నితమైన భవనాన్ని నిర్మాణం చేస్తానని అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దలు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని నిరుద్యోగులకు, ఉద్యోగ నిలయాలుగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి మెంబర్ శశిభూషణ్ కాచే, సహకార చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సీనియర్ నాయకుడు అజీమ్ ఖాన్, కుడుదుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, తాటి బుచ్చయ్య గౌడ్, ఆరెల్లి వరుణ్ గౌడ్, బెజ్జంకి డిగంబర్, గడ్డం సత్యనారాయణ, బూడిద రమేష్, చంద్రు విజయ్, ఎరుకల సురేష్, శ్రీనివాసు, ఫహీం. శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ముర్మూరు నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ముర్మూరు నుంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ బుధవారం తెలిపారు. మూర్మూరు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి పంప్ హౌస్ ప్యానెల్ రూమ్లో గల మిషన్ భగీరథ ప్యానల్ బోర్డులో సాంకేతిక సమస్య తలెత్తడం వలన జూలై 2 ఉదయం 9.45 గంటల నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, మరమ్మత్తు పూర్తి కాగానే నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని, అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ తండ్రి మృతి

### - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య సెంటినరీ కాలనీ**


రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తండ్రి ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కొండు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈయన వెంట పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, కరీంనగర్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి మనోహర్ మాజీ వార్డ్ సభ్యులు తన్నీరు ప్రదీప్,కొండు వేణు మాధవ్, కొండు ప్రతాప్‌లు ఉన్నారు.

# పేద ప్రజల సొంతింటి కలను నిజం చేశాం

**- మౌలిక వసతుల కల్పనకు రూ.10 కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**



గత పాలకులకు చేతకాక వదిలిపెట్టి పోయిన ఇళ్లను తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి రోజు నుండి పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయాలనే ఆలోచనకు కార్యరూపం తీసుకురావడం ద్వారా నేడు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిరుపేదలకు అందుబాటులోకి రానున్నాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జంగాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు రూ.3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో సెప్టిక్ ట్యాంక్, సీవరేజ్ పైప్ లైన్‌తో పాటు మరో రూ.3 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేద ప్రజల ఆశలతో చెలగాటం ఆడారని, ఇక పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రావు అనుకున్న సమయంలో తాను వెంటబడి చిత్తశుద్ధితో కొట్లాడి పేద ప్రజల కలను నిజం చేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రతి నిరుపేదలకు ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఇక్కడ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మౌళిక వసతుల కొరతతో నివాసయోగ్యంగా లేవని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే ఆయన స్పందించి వసతులు కల్పించడానికి రూ.10 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో ప్రధాన రహదారి నుండి 2 బి.హెచ్.కె కాలనీకి చేరుకోవడానికి అనుసంధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్, వీధి దీపాలు, డ్రైనేజ్ తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. పేద వారికి అన్యాయం జరగవద్దనే కాంక్షతో గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్దిదారులను మార్చకుండా వారికే ఈ ఇండ్లను డ్రా ద్వారా కేటాయించడం జరిగిందని, అభివృద్ది పనులు పూర్తయిన వెంటనే సంబందిత మంత్రులను ఆహ్వానించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అందరం కలిసి పండుగలా జరుపుకుందామని రాజ్ ఠాకూర్ తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె..అరుణశ్రీ, సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, గృహ నిర్మాణ విభాగం అధికారులు, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పాతపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు బుధవారం గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక, సురేష్, అచ్చ లావణ్య, గోపు సురేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబానికి ఆది పరమార్శ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎనుగు గంగారెడ్డి మరణించగా ఆయన కుటుంబంను బుదవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గంగారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. 2004 నుండి 2009 వరకు ఎంపీటీసీగా సిరికొండ గ్రామ ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గోనె కాపు నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామ శ్రీ శివాజీ గోనెకాపు రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది.ఈ సంఘం అధ్యక్షులుగా అంబల్ల రవీంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా అయిలేని రాజారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఇద్దం గంగారెడ్డి, కోశాధికారిగా అయిలేని భరత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఇద్దం సుధీర్ రెడ్డి, అంబల్ల భూమారెడ్డి, సూర విజయ్ రెడ్డి, గుజ్జుల కిరణ్ రెడ్డి, ఇద్దం తిరుపతి రెడ్డి,అంబల్ల వంశీ కృష్ణారెడ్డి, అంబల్ల శివకుమార్ రెడ్డి, అంబల్ల రాజు రెడ్డి,బేతి రాజు రెడ్డి,అయిలేని నారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా పొచ్చమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని కేశవ నగర్‌లో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భక్తితో అందరు పరవసించగా అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుగంధ పువ్వులతో,అమ్మవారిని అలంకరించగా,వేద పండితులు మంగోలి సతీష్ శర్మ ఆధ్వర్యంలో మునుగోటి సత్యనారాయణ శర్మ,భరత్ శర్మ,సాయి సుధీర్ శర్మ లు మొదటిరోజు మంగళవారం పుణ్యాహవచనం నిర్వహించగా రెండవ రోజు బ్రాహ్మణోత్తమాలు పూజాది కార్యక్రమాలు చేసి, అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేసారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహ దాత గంట్యాల ప్రసాద్, వరలక్ష్మి,గంట్యాల ప్రవీణ్-లక్ష్మి,శ్రీ కేశవ్ నగర్ వాసులు,ప్రజలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**- భార్య కాపురానికి రావట్లేదని జీవితంపై విరక్తి**

**సూర్య ధర్మపురి**



భార్య కాపురానికి రావడం లేదని జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన అలకుంట రాజశేఖర్ ఉపాధి నిమిత్తం దుబాయ్‌లో పని చేస్తూ ఉండేవాడు. అతనికి 8 సంవత్సరాల క్రితం ధర్మపురికి చెందిన జ్యోతితో వివాహం జరిగింది. ఇటీవల రాజశేఖర్ దుబాయ్‌కి వెళ్లగా జ్యోతి తన పుట్టింటికి వెళ్లి ఉంటుంది. రెండు నెలల క్రితం జ్యోతి రాజశేఖర్‌ని దుబాయ్ నుంచి రావాలని ఫోన్ చేయగా స్వగ్రామానికి వచ్చాడు. నెల రోజుల క్రితం జ్యోతి రాజశేఖర్‌తో గొడవ పడి తన తల్లి ఇంట్లో ఉంటుంది. ఈ నెల 1న సాయంత్రం నాలుగున్నర సమయంలో భార్య జ్యోతితో ఫోన్లో మాట్లాడి తను కాపురానికి రానని తెలపడంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తీసుకొని పక్కనే ఉన్న మామిడి తోటలోకి వెళ్లి తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అక్కడే ఉన్న అల్లపు బాపు, మహేందర్‌లు 108 అంబులెన్స్‌లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రాజశేఖర్ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 5 గంటల సమయంలో మృతి చెందినట్లుగా ఎస్సై తెలిపారు. రాజశేఖర్ తల్లి ఆలకుంట శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## త్రిశక్తి ఆలయంలో చతుర్థి వార్షికోత్సవ వేడుకలు..

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో చతుర్థి వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పురోహితులు విధు మౌళి శర్మ ఆధ్వర్యంలో ఉదయత్ పూర్వం నుండి పుణ్యావాహచనం, 108 కళశాలతో అభిషేకం ఉదయం యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించి అనంతరం కుంభాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం,బేతు భాస్కర్,గుజ్జేటి శ్రీనివాస్,ఉడుత శ్రీనివాస్,వడ్డేపల్లి చిన్నయ్య, సముద్రాల భానుమూర్తి, ఆడెపు రమణ, తోట ప్రసాద్, అన్నం నాగరాజు, ద్యావనపెల్లి గణేష్, వడ్డేపల్లి శివ, లక్ష్మణ్, సురేష్, దుర్గ ప్రసాద్, యామ రఘు, ద్యావనపెల్లి కార్తీక్, సాయి, గురుడు హనుమాన్లు, గుంటుక ప్రవీణ్, వాసం నరేష్, భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో శివాజీ నగర్ హై స్కూల్ నుండి ర్యాలీగా వెళ్లి చౌరస్తా వరకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.రైతు భరోసా కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా రైతులు,మహిళలు పార్టీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెల ల్లోనే రాష్ట్రంలో ఉన్న 25 లక్షల రైతులకు 20వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని కొనియాడారు. కేవలం 9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసా నిచ్చి రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని అభివర్ణించారు. కేవలం సంవత్సరంనర కాలంలోనే ఈ దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. అదేవిధంగా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాడు 72,000 కోట్లను దేశవ్యాప్తంగా రుణమాఫీ చేసామని అన్నారు.రైతు బీమా,రైతు భరోస ఇస్తున్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్లు జోగినపల్లి వెంకట రామారావు వెసిరెడ్డి దుర్గారెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.


## రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే సెస్ లక్ష్యం..

**- మల్లారెడ్డిపేటలో అదనపు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం**

**- సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు**

**సూర్య గంభీరావుపేట**

రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే సెస్ లక్ష్యమని సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణ రావు అన్నారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డి పేట గ్రామంలో వ్యవసాయ భూములలో లో వోల్టేజ్ సమస్యకు 100కేవీ అదనపు ట్రాన్స్ఫార్మర్‌ను అయన బుధవారం ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సెస్ కోట్ల రూపాయల వ్యయంతో నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ ఆనంద్, రైతులు, సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇండోర్ తరహాలో

# కరీంనగర్ డంప్ యార్డు సమస్య పరిష్కరిస్తా

- దంప్ యార్డ్ సమస్యను పరిష్కరించి తీరుతా..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



సూర్య కరీంనగర్

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, దంపు యార్డు సమస్య పరిష్కారంలో భారతదేశంలోనే ముందుండి మంచి పేరు సంపాదించుకున్న ఇండోర్ తరహాలోనే కరీంనగర్ దంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు తాను ముందుండి కార్యాచరణ రూపొందిస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నగర శివారులో దంపు యార్డు సమస్య చాలా తీవ్రంగా ఉందని, ప్రజలు శ్వాసకోశ క్యాన్సర్ ఇతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనేందుకే స్వయంగా డంప్ యార్డ్ పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు.బుధవారం సాయంత్రం కరీంనగర్ శివారులోని బైపాస్ రోడ్ లో ఉన్న దంపు యార్డును వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ట్రాక్టర్లో వెళ్లి డంప్ యార్డ్ పరిస్థితిని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సమస్య వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రజల సమక్షంలో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు తాను ముందుంటానని, ప్రజల ఆవేదన కాదు ఇది నా ఆవేదన అని పేర్కొన్నారు. డంప్ యార్డ్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, ప్రజలను నిత్యం వేధిస్తున్నదని ఈ సమస్య పరిష్కారానికి ఒక మార్గాన్ని అన్వేషిస్తున్నానని తెలిపారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి ఇండోర్లో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు కరీంనగర్ లో అవగాహన కల్పించేందుకు రెండు రోజులపాటు సెమినార్ నిర్వహిస్తామని, ఇందుకు ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించానని తెలిపారు. నరహరి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారని రాజేంద్రరావు పేర్కొన్నారు. తన తండ్రి జగపతిరం అంటే ఈనెలేని అభిమానమని పేర్కొన్నారని తెలిపారు. ఆ గౌరవంతోనే కరీంనగర్ వచ్చి సెమినార్లో పాల్గొంటారని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇండోర్లో డంప్ యార్డ్ సమస్య పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రత్యేక నిపుణుల బృందాన్ని సైతం తీసుకురావాలని కోరానని చెప్పారు. ఈ సెమినార్కు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, సిడిఎంఏ శ్రీదేవి పలువురు అధికారులను ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.తాను కూడా ఇందుకు సంబంధించిన నిపుణుల బృందాన్ని సైతం తీసుకొస్తానని చెప్పారు. డంపు యార్డు సమస్య పరిష్కారానికి తగిన బడ్జెట్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని రాజేంద్రరావు తెలిపారు. కరీంనగర్ లోని ఐదు డివిజన్ల ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి ముందు ఉంచి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందుకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ని కలిసి నిధులు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి నిధులు ఇప్పించాలని కోరుతానని తెలిపారు. బండి సంజయ్ కరీంనగర్ బిడ్డగా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గుండెల్లో నుంచి మాట్లాడి ప్రజా ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్యులు అంజన్ కుమార్, కట్ల సతీష్ పడిశెట్టి భూమ య్య, ఆకుల నరసన్న గంట శ్రీనివాస్, తుమ్మన పల్లి శ్రీనివాసరావు కర్ర రాజశేఖర్, కోటగిరి భూమా గౌడ్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, ముద్దసాని క్రాంతి ఆకుల ఉదయ్, దొంతి గోపి, శ్రావణ్ నాయక్, బత్తిని చంద్రయ్య గౌడ్, గడ్డం శ్రీరాములు, బొమ్మ ఈశ్వర్ గౌడ్ బోనాల మురళి పలువురు నాయకులు, స్థానికులు మంగ, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ దేవస్థానం చైర్మన్గా లక్ష్మణ్

- పాత పాలకవర్గమే కొనసాగింపు
- ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

సూర్య తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామం లోని శ్రీ సీతారామ లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానం చైర్మన్గా బందారిపెల్లి లక్ష్మణ్ తిరిగి నియామకమయ్యారు. లక్ష్మణ్ తోపాటు గత పాలకవర్గాన్నే కొనసాగిస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో బందారిపెల్లి లక్ష్మణ్ తదితరులకు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధే ధ్యేయంగా ఆలయ పాలకవర్గం పని చేయాలన్నారు. గతేడాదిలో పాలకవర్గం పనితీరు ఆధారంగానే ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నామని, సంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, దాతల నుంచి విరాళాలు సేకరించాలని, ఈ విషయంలో పారదర్శకత పాటించాలన్నారు. ఆలయానికి ఉన్న విశిష్టతను కాపాడుకుంటూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిని కొనసాగిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బందారిపెల్లి లక్ష్మణ్, పాలకవర్గ సభ్యులు గాజుల అంజయ్య, బుత్కూరి శ్రీనివాస్, కవ్వంపల్లి మహేశ్, జినుక శ్రీనివాస్, గోలి లక్ష్మి, కందుకూరి లక్ష్మీరాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, రొడ్డ సాగర్,చిట్టి బాబు, సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులన్ని వెంటనే విడుదల చేయాలి

- డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి

సూర్య వీణవంక

పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని మంజూరు చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వీణవంక మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, టిఎస్ జిఎల్ఐ, ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యారంగంలో అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న జిల్లా విద్యాధికారులు, ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారుల పోస్టులతో పాటు ఉపాధ్యాయుల, పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని, డైట్, బిఈడి కళాశాలలో లెక్చరర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు. డిఏలు, పిఆర్సీ సుదీర్ఘ కాలం పెండింగ్ లో పెట్టడం సరికాదని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న జీవన వ్యయాలకనుగుణంగా ఎప్పటికప్పుడు డిఏలు, వేతన సవరణ ఎలాంటి జాప్యం లేకుండా ఇవ్వాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం. సదానందం, జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షులు కనకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వి. నర్సింహా రెడ్డి, ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

సూర్య కరీంనగర్ టౌన్



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి పాను గంటి ఐరిన్ పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే పిల్లలకు అవసరాల నిమిత్తం నోట్ బుక్స్ పెన్సిల్స్ స్వీట్స్ కంపాస్ బాక్సులు ఇవ్వడం జరిగింది. పానుగంటి కళ్యాణి సహకారంతో ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

- నలుగురిపై కేసు నమోదు

సూర్య తిమ్మాపూర్




అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని నలుగురిపై కేసు నమోదు చేసమని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మానకొండూర్ మండలంలోని లింగాపూర్ నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుకతో కూడిన ట్రాక్టర్లను అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా కరీంనగర్ తీసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు అల్గునూర్ గ్రామ శివారులో పట్టుకోవడం జరిగింది.అక్రమ ఇసుక తరలిస్తున్న ఉప్పుల సంపత్, వరికొప్పుల ఆంజనేయులు, కందుకూరి శ్రీనివాస్, మోదుంపల్లి హరీష్లపై కేసు నమోదు చేసమని, పట్టుబడిన రెండు ట్రాక్టర్లను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్కి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించి నట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

## ఆన్ లైన్ ద్వారా మెరుగైన సేవలు

సూర్య హుజురాబాద్




హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసు పత్రిలో వైద్య చికిత్స కోసం ఆన్ లైన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు పొందవచ్చని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సహజంగా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందడం కోసం లైన్లో వేచి ఉండి ఓపి స్లిప్పు తీసుకున్న తర్వాత వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని, కానీ క్యూలో నిలబడకుండా ఆన్ లైన్ ద్వారా ఓపి స్లిప్పు పొందవచ్చని ఆయన అన్నారు. వైద్య సేవలు పొందడం కోసం వచ్చే ప్రజలు తమ స్మార్ట్ ఫోన్లో అభ యాప్ను ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని, అందులో నుండి తమ వివరాలను నమోదు చేసి దానిని ఆసుపత్రిలో చూపితే ఓపి స్లిప్పు వస్తుందని అన్నారు. దీని వల్ల క్యూ లైన్ పెద్దగా ఉన్నప్పుడు లైన్లో నిల్చోవలసిన అవసరం ఉండదని, వేగంగా వైద్య సేవలు పొందవచ్చని అన్నారు. ఆసుపత్రిలో దీనికి సంబంధించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశామని, దానిపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా సేవలను పొందవచ్చు అని అన్నారు. మొదట క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి తర్వాత మీ వివరాలను అందులో నమోదు చేయాలని, మొత్తం వివరాలు నమోదు కాగానే మీకు టోకెన్ నెంబర్ వస్తుందని, టోకెన్ నెంబర్ను కౌంటర్లో చూపితే ఓపి స్లిప్పు వస్తుందని ఆయన తెలిపారు. ప్రజలకు మరింత వైద్య సేవలు వేగంగా అందించడం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు.

## గండ్రపల్లిలో మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

సూర్య జమ్మికుంట రూరల్



జమ్మికుంట మండలం లోని గండ్రపల్లి గ్రామంలో బుధవారం గ్రామస్తులు, భక్తులు మహంకాళీ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని, వర్షాలు మంచిగా పడాలని, పంటలు మంచిగా పండి అధిక రాబడులు రావాలని, రైతులు సంతోషముగా ఉండాలని గ్రామ ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మి కుంట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో

# మున్నూరుకాపు వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్‌కు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**

తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా చల్ల హరిశంకర్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ సూదుల వెంకటరమణ పటేల్ మాట్లాడుతూ"సంఘానికి నిబద్ధతతో సేవలం దించిన హరిశంకర్ నాయకత్వం మరింత బలో పేతం అవుతుంది. ఆయన ఆలోచనలు, కార్యక లాపాలు మున్నూరుకాపు సామాజిక, ఆర్థిక పురోగతికి దిక్సూచి కావాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం




అందించి సన్మానించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయిలో చైతన్య యాత్రలు నిర్వహించి, మున్నూరు కాపు సమాజాన్ని ఒకతాటిపైకి తీసుకురావాలని ఫోరం ఆకాంక్ష వ్యక్తం చేశారు. మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్ మాట్లాడుతూ ఇది గౌరవమే గాక బాధ్య తను మరింత పెంచే సందర్భం. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు బంధువుల ఐక్యత, సంక్షేమం కోసం నా శక్తిమేర సేవ చేస్తాను. జర్నలిస్టుల నుంచి వస్తున్న అభినందనలు నాకు ప్రోత్సాహంగా నిలుస్తాయి అని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్ట్ గౌరవ అధ్యక్షులు బోనాల తిరుమల పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్ పటేల్, టియుడబ్ల్యూజె అధ్యక్షులు శ్రీనివాస్ పటేల్, బోనాల వెంకటేష్ పటేల్ , రఘు పటేల్, సుగుణాకర్ పటేల్, మడిపల్లి శ్రీనివాస్ పటేల్ ,మంద శ్రీనివాస్ పటేల్, హరికృష్ణ పటేల్, చల్ల కృష్ణ పటేల్, సుమ పటేల్, మధు పటేల్, పలువురు సీనియర్ జర్నలిస్టులు, సంఘ నాయకులు, పలువురు మున్నూరు కాపు మేధావులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలపై

# కరీంనగర్ పోలీస్, మున్సిపల్ అధికారుల కృషి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి శాశ్వత పరిష్కార మార్గాలపై పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ లు సంయుక్తంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నాడు నగరంలోని బ్లాక్ స్పాట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, మున్సిపల్ కమిషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే, తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ఈ ప్రాంతాల్లో



ప్రమాదాలకు గల కారణాలను అధ్యయనం చేస్తున్నామని, వాటి నివారణకు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పద్మ నగర్ బైపాస్, రాం నగర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్డు, నాఖా చౌరస్తా, కేబుల్ బ్రిడ్జి, బైపాస్ రోడ్డు వద్ద గల మలుపులను పరిశీలించినట్లు వివరించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల ఐలాండ్‌ల ఏర్పాటు, యూ-టర్న్‌ల ఏర్పాటు, యూ-టర్న్‌ల కుదింపు, సీసీ కెమెరాల ఏర్పాటు, బైపాస్ రోడ్డులో హెచ్‌కేఆర్ సంస్థ చేపట్టవలసిన నిర్మా ణాలు వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయిం చారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖతో పాటు మున్సి పల్, ఆర్అండ్‌బి, హెచ్‌కేఆర్ సంస్థ, స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు. నగర ప్రజల భద్రతే లక్ష్యంగా శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

# గోరింటాకు ఏ అందం..... ఆరోగ్యం...

### - ఆషాడంలో గోరింటాకుపై మహిళల ఆసక్తి

**సూర్య, హుజురాబాద్.**

అనేక ప్రత్యేకతలు వున్న ఆషాడ మాసంలో సాంప్రదాయం ను గౌరవించే మహిళలు ప్రత్యేకంగా అందం, ఆరోగ్యాన్నిచ్చే గోరింటాకు ను పెట్టుకోవడానికి ఆసక్తి చూపుతారు. వేసవి కాలం తర్వాత వచ్చే ఆషాడ మాసంకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ మాసంలోనే వారాహి ఉత్సవాలు, బోనాల పండుగలు, తొలి ఏకాదశి, గోరింటాకు పెట్టుకోవడం లాంటివి. ఆషాడం వచ్చిందంటే ఆడవాళ్ళ చేతులు ముఖ్యంగా ముత్తైదువులు , యువతులు, బాలికలు గోరింటాకు పెట్టుకోవడంతో అందంగా ఎర్రగా కనబడతాయి. ఉత్తరాది వైపున దీనిని మెహిందీ గా, దక్షిణాది వైపున మహిళలు చేతులకు కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అనాదిగా ఆషాడ మాసంలో ఆడవాళ్లు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇది ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఇంతేకాక అందంగా కనబడుతుంది. ఆషాడం వచ్చిందంటే తమ పరిసరాల్లో ఉన్న గోరింటాకు (మైదాకు) చెట్టు నుండి ఆకులు తెంపి, దానిని రోలులో దంచి మెత్తగా అయిన తర్వాత చేతులకు కాళ్లకు





పెట్టుకుంటారు. పలు ప్రాంతాల్లో మహిళలంతా కలిసి గోరింటాకును పెట్టుకొని పండుగగా జరుపుకోవడం అలవాటు. పాఠశాలల్లో కూడా గోరింటాకు ఉత్సవాన్ని జరుపుకుంటారు. గోరింటాకును ఆడవారితో పాటు మగవారు కూడా కొన్ని ప్రాంతాల్లో పెట్టుకుంటారు. మగవారు ఎడమ చేతికి పెట్టుకోవాలని ఒక నియమం ఉంది.

**- గోరింటాకు వల్ల ఉపయోగాలు**

ఔషధ గుణాలు కలిగిన గోరింటాకును పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉన్న ఉష్ణాన్ని తొలగిస్తుందని దీనితోపాటు వాతాన్ని కూడా తగ్గిస్తుంది. పూర్వం మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో ఆషాడ మాసంలో ఎక్కువగా పొలంలో పనిచేస్తుండడంతో వారి పాదాలు బురదతో నిండిపోయి ఉండటం వల్ల కాళ్లలో, గోర్లలో మట్టి చేరి ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం ఉంటుంది. గోరింటాకు పెట్టుకోవడం వల్ల చర్మ సంబంధ వ్యాధులు రాకుండా ఉంటాయి. అరికాలుకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. ఈ కారణంగా గోరింటాకును పలు ప్రాంతాల్లో ఆడవారితో పాటు మగవారు కూడా అరికాలికి పెట్టుకుంటారు. చాలామంది మహిళలు గోరింటాకును తలపై న వెంట్రుకలకు పెట్టుకుంటారు. దీనివల్ల వెంట్రుకల కుదుళ్ళు గట్టిపడతాయని ఎలాంటి తలకు ఇబ్బంది పెట్టే సూక్ష్మక్రియలు ఉండవని తలనొప్పి కూడా రాదని భావిస్తుంటారు. ఆషాడం మాసంలో గోరింటాకు పెట్టుకొని చేతులు ఉండవని ఒక నానుడి ఉంది.

**- గోరింటాకు మహిళలకు ఇష్టం ...**

సూర్యకుమారిజి ఆషాడ మాసంలో తప్పనిసరిగా ప్రతి మహిళ చేతులకు కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ అని దానివల్ల ఆరోగ్యం అందం వస్తుందని ఇది మహిళలకు ఇష్టమని హుజురాబాద్ కు చెందిన టీచర్ సూర్యకుమారి అన్నారు.




## సూర్య కథనానికి స్పందన

**సూర్యముస్తాబాద్**

"కంపు కొడుతున్న పబ్లిక్ టాయిలెట్స్..మాంసం వేస్టేజ్ ను రోడ్ల పైన వేస్తున్న వైనం"అనే శీర్షికను బుధవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. పబ్లిక్ మూత్రశాలలో బ్లీచింగ్ పౌడర్ తో సానిటైజ్ చేసి,కంపను తొలగించారు.

సూర్య ఎఫెక్ట్



## సీనియర్ సిటీజేన్లకు ప్రభుత్వం అండ

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సీనియర్ సిటీజేన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉన్నదని ,వారి సమస్యల పరిష్కారానికి తాను ఏళ్ళవేళలా తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పొన్నాల గార్డెన్స్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి,జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,నాయకులు దిండిగాల విఠల్, ఎం.డి.యాకూబ్, బత్తుల శంకర్,నాయిని సంజీవ రావు, ఎం.డి.ఇక్బాల్, పబ్బా శివానందం,వొజ్జల బుచ్చిరెడ్డి,బి.రాజేశ్వర్,కే.సత్యనారాయణ, కరుణ,విజయ లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

**సూర్య మల్లాపూర్**

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా' అనే శీర్షికన నేటి దినపత్రిక సూర్యలో మంగళవారం ప్రచురించిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. బుధవారం నిర్వహించిన దాడుల్లో అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్ ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నట్లు తహశీల్దార్ గుగ్గిళ్ల రమేష్ తెలిపారు. మండలంలోని వెంకట్రావ్ పేట్‌లో అక్రమంగా నిలువ వుంచిన సుమారు 20ట్రిప్పుల ఇసుక డంపును గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సూర్య ఎఫెక్ట్





## ఆవోప కరీంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, సిఏ డే నిర్వహణ

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణ అవోప ఆధ్వర్యంలో అవోప భవన్‌లో డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అవోప ఉపాధ్యక్షులు సామ నారాయణ ,పి వి రామకృష్ణ పాల్గొని ఆవోపా సామాజిక కార్యక్రమాల పట్ల సభ్యులందరికీ తెలియజేశారు.అధ్యక్షుడు నలుమాసు సుదర్శనం మాట్లాడుతూ కరీంనగర్ ఆవోప ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి ప్రజలకు సేవలందిస్తున్న సీనియర్ డాక్టర్లను మరియు చార్టెడ్ అకౌంటెంట్ లను సన్మానించడం ద్వారా వారి సామాజిక సేవను గుర్తిస్తున్నట్లు మరియు రాబోయే కాలంలో ప్రజలకు ఒక పెద్ద మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు.ఆ తర్వాత రాష్ట్ర జిల్లా స్థాయి అధ్యక్ష , కార్యదర్శులు కొమురవెల్లి వెంకటేశం అయిత ఈశ్వర్ ప్రసాద్ ఆవోపా భవన్ ట్రస్ట్ అధ్యక్షులు కట్కూరి సుధాకర్ నేటి ప్రాధాన్యత వివరిస్తూ ఆవోపా చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ పబ్బా కైలాస్ ,డాక్టర్ ఎలగందల రమేష్ ,డాక్టర్ రావికంటి మురళి , డాక్టర్ సూర రామచంద్ర ,డాక్టర్ రాజూరి వెంకటేశ్వర్లు , డాక్టర్ చొక్కారపు రాము ,డాక్టర్ పైడా రవికుమార్ ,డాక్టర్ జి లక్ష్మణ మూర్తి ,మహిళా డాక్టర్లలో డాక్టర్ నీలిమ ,చార్టెడ్ అకౌంటెంట్ లలో సీనియర్లైన ముక్క హరీష్ బాబు ,ఎల్లంకి రమేష్ ,చొల్లేటి రమేష్ లను కండువ,పూల బోకె మెమెంటో లతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవోప ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్ ,విశ్వనాథుల రమేష్ , గజవాడ శ్రీనివాస్ , ట్రెజరర్ కట్కూరి చంద్రశేఖర్ ,మీడియా ఇంచార్జ్ పుల్లూరి రవీంధర్ ,అయిత యోగేంద్ర ప్రసాద్, గోగుల రాములు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాల సాధన దిశగా

# విద్యాబోధన సాగాలి ..

### - జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య

**సూర్య కరీంనగర్**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సప్తగిరి కాలనీ పాఠశాలను జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య సందర్శించారు.వారు ప్రార్థన సమయంలోనే పాఠశాల హాజరై పాఠశాలలో జరుగుతున్న ప్రార్థనను, ఇతర కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా 9వ,మరియు 10వ,తరగతులలో జరుగుతున్న జీవశాస్త్ర, గణిత శాస్త్ర బోధనాభ్యాసన ప్రక్రియలను పూర్తిస్థాయిలో పీరియడ్ అయిపోయేంత వరకు కూర్చుని తరగతి గది బోధనలను పరిశీలించడం జరిగింది.తర్వాత విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి ఒక్కరికి జీవిత ఆశయం ఉండాలని జీవిత ఆశయం, వృత్తి వేర్వేరు అంశాలని వృత్తే జీవిత ఆశయం కాదని, జీవిత ఆశయం అనేది సమాజ హితము దేశహితంగా సాగాలని వారు



సూచించారు జీవిత ఆశయ సాధనకు చేపట్టే వృత్తిని మార్గంగా ఎంచుకోవాలని వారు మార్గదర్శనం చేశారు. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై బోధన అభ్యసన సామర్థ్యాల సాధన దిశగా విద్యాబోధన సాగాలని, ప్రతి పీరియడ్ నిత్య నూతనంగా ఉండే విధంగా ఉపాధ్యాయులు తయారు కావాలని, విద్యార్థులకు బోధించే ముందు మనం బాగా ప్రాక్టీస్ చేసుకోవాలని అప్పుడే పూర్తిస్థాయిలో అనుకున్న విద్యా లక్ష్యాలు సాధిస్తామని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని ఆ దిశగానే మన ఆలోచనలు సాగాలని వారు సూచించారు. బోధన అనేది బాధతోనో, బాధ్యత తోనో కాకుండా సంతోషంగా, ఆనందిస్తూ ఆస్వాదిస్తూ బోధనను అందించాలని అప్పుడే పాఠశాల వాతావరణం అహ్లాదకరంగా తీర్చిదిద్దబడు తుందని వారు పేర్కొన్నారు.అలాగే విద్యార్థుల సంఖ్య పెంపు కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని వారి ఈ సందర్భంగా సూచించారు. జిల్లా విద్యాధికారి వెంట జిల్లా విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త మిల్కూరి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం

**సూర్య కరీంనగర్**




ఇంజనీర్ ఇన్ చీఫ్ పరిపాలన విభాగం ఎల్ఎండిలోని నీటిపారుదల శాఖలో పనిచేసి పదవి విరమణ పొందిన శంకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఇంజనీర్ ఇన్ చీఫ్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో వారి పదవి విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొని వారిని బొకే శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమే అని ఉద్యోగిగా వారు చేసిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుంటాయని శంకర్ సారు ఉద్యోగిగా పదవి విరమణ పొందిన ఉద్యోగుల హృదయాల నుంచి విరమణ పొందలేదని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి వృత్తినేదైవంగా భావించి ఎలాంటి సస్పెన్షన్ అవినీతి ఆరోపణలు లేకుండా పదవి విరమణ పొందడం ఆయన వృత్తికి వారు తీసుకొచ్చిన గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగి శ్రీనివాస్ రామచంద్రారెడ్డి వెంకటేశ్వరరావు మామిడి రమేష్ ప్రభాకర్ గంగార రమేష్ రవీందర్ రెడ్డి సందీప్ రావు అస్గర్ కయ్యం శ్రీనివాస్ హరికృష్ణ యోగేందర్.

## అక్రమాలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామపంచాయతీని జిల్లా కలెక్టర్ పమీల సత్పతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను, జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అందులోని వసతులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను, పరిశుభ్రతను పర్యవేక్షించి కొన్ని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాజగోపాల్ ఎంపీ ఓ,హౌసింగ్ ఏఈ సుప్రియ,నాయబ్ తహసిల్దార్, డాక్టర్ వెంకటరమణ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ సజిదా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జూలై 4 న చలో సెక్రటేరియట్

### - డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి

**సూర్య తిమ్మాపూర్**




రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని చలో సెక్రటేరియట్ ముట్టడిని యువత విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి పిలుపునిచ్చారు. స్థానిక తిమ్మాపూర్ మండల కమిటీ సమావేశాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు జి లక్పతి నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి హాజరై మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ను అమలు చేసి ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. యూత్ డిక్లరేషన్ హామీలను అన్నింటిని అమలు చేయాలని నిరుద్యోగులతో చలో సెక్రెటరీ యట్ కార్యక్రమం జూలై 4న నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ పాలకుల వల్ల ఉద్యోగాలు లేక యువత ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా యువతతో చలో సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుర్ర వంశీ తాళ్ల కిరణ్ కనకం జోసెఫ్ మాతంగి రాజయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ స్తంబాన్ని డికొన్న ఆర్టీసీ బస్సు

### - త్రుటిలో తప్పిన ప్రమాదం

**సూర్య గంగాధర**




గంగాధర బస్ స్టేషన్ దగ్గర ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కరెంట్ స్తంభం డికొన్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గంగాధర మండలంలోని మధురానగర్ బస్టాండ్ లో బుధవారం కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో గంగాధర బస్టేషన్ సమీపంలో ఉన్న కరెంట్ పోల్ కు అదుపు తప్పి డికొనడం తో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. బస్సులో ప్రయాణిస్తున్న 34 మంది ప్రయానికులకు పెను ప్రమాదం తప్పిందని అన్నారు. రోడ్డు ఆనుకొని బురదమయంతో ఉండడం వలన ఈ ప్రమాదం జరిగిందని,డ్రైవర్ నిర్లక్ష్యం మరో కారణం అన్నారు.ఈ ప్రమాదంతో అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

**సూర్య కరీంనగర్**




జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను మంగళవారం అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదా%శీ% వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో కే.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాణపు ఆగయ్య తదితరులు పాల్గోన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్ టౌన్**

హుదా హైస్కూల్ కరీంనగర్ అకాడమిక్ అడ్వైజర్ అబ్దుల్ రఖీబ్ హామేద్ లతీఫి పెద్ద కుమారుడు మహమ్మద్ అబూబకర్ అనస్ వివాహ రిసెప్షన్, హెరిటేజ్ ప్యాలెస్ అత్తాపూర్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈవివాహ వేడుకకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ ఖాలీద్ ముబశ్శిర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాజిద్ ఖాన్, కరీంనగర్ జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, జర్నలిస్ట్ నిసార్ అహ్మద్, హుదా స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫి, ఉపాధ్యక్షుడు ఖాలీద్ లతీఫి, నయిమ్, ఆయాజ్ తదితరులు హాజరై వరుడికి శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం సమావేశాం

**సూర్య - మానకొండూర్ :**
గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయి పిలుపుమేరకు మానకొండూర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం సమావేశాన్ని మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గ్రామ పంచాయతీ ఉద్యోగ సంఘం జేఏసీ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కరోబార్ల సమస్యలు చాలా ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరించుట కొరకు జేఏసీ ని ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామంలో పనిచేసే వ్యక్తుల్లో కారోబార్ పాత్ర చాలా ముఖ్యమన్నారు. అలాంటి కారోబార్లను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వం ఇబ్బందుల పాలవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే 51 జీవోను రద్దు పరచాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిలో కారోబార్లు ముందు వరుసలో ఉంటారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జే.ఏ.సి రాష్ట్ర కమిటీని పిలుచుకొని వెంటనే చర్చలు జరిపి కారోబార్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కలం పట్టిన కారోబార్ పారాబట్టాలంటే అది ఏవిధంగా సమంజసం అవుతుందో చెప్పాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ అని అనడం చాలా బాధగా ఉందన్నారు. కొందరు పంచాయతీ కార్యదర్శులు మీరు కారోబర్లు కాదు మీరు మల్టీపర్పస్ కనుక పారబట్టి గడ్డిని చెక్కాలంటూ డ్రైనేజీలు శుభ్రం చేయాలని వారు బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు తెలియజేసారు. కొందరు అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు.అలాంటి సందర్భాలకు తావివ్వకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని 51 జీవో వెంటనే రద్దుచేసి కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ కలిగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత రోజుల్లో ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని వెంటనే జీతాలు పెంచి గ్రామపంచాయతీ కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రామ పంచాయతీ ఉద్యోగ సంఘం జేఏసీ గౌరవ అధ్యక్షులు వెంగళం కనకాచారి, ఉపాధ్యక్షులు నర్సింగొజు శ్రీనివాస్, మారెళ్ళ రాజేష్, తాళ్లపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి రవి యాదవ్, జాయింట్ సెక్రెటరీ కోలాపురి రాజ నరసయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వంతో మంచినీటి సరఫరాకు అంతరాయం



**సూర్య, వీణవంక**
అధికారుల అలసత్వంతో మంచి నీటి బావిలో నీరు ఉన్న సరఫరాకు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్న దుస్థితి వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ప్రతిరోజు ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్న గత మూడు రోజుల నుండి అధికారుల పర్యవేక్షణ లోపం, అలసత్వంతో నీటి సరఫరా జరగడం లేదు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇక్కడ ఎదుర్కొంటున్నారు. రోజువారి దినచర్యలో భాగంగా నీటి పాత్ర కోకొల్లలు. తక్షణమే ఇబ్బందులను అధికారులు గుర్తించి నీటిని సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. కాగా రెడ్డిపల్లి పంచాయతి కార్యదర్శి బి. నరేష్ ని వివరణ కోరగా మిషన్ భగీరథ మెయిన్ పైపు లైను కిష్టంపేట వద్ద రిపేర్ కావడం, అలాగే గ్రామంలోను మంచినీటి బావి వద్ద మోటర్ కాలిపోవడంతో గ్రామ ప్రజలకు నీటిని అందించలేకపోతున్నామని తెలిపారు. బుధవారం నుంచి నీళ్లు వస్తున్నాయని అని తెలిపారు.

# దుర్గాభవానీ అమ్మవారికి అలచంత మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని అలచంత మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.




# తాళం వేసిన ఇంట్లో చోరి...

### - బంగారం, వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

**సూర్య, జమ్మికుంట రూరల్**
జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరి చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.... సైదాబాద్ గ్రామానికి చెందిన వేముల సత్యనారాయణ అనే వ్యక్తి బుధవారం 11 గంటలకి తన పని నిమిత్తం జమ్మికుంటకు వచ్చాడని, తర్వాత అతని భార్య అయిన వేముల సుజాత తన ఇంటికి సుమారుగా 11.50 నిమిషాలకి తాళం వేసి వనభోజనాల కోసం బయటకు వెళ్లిందని తర్వాత తన పని ముగించుకొని మధ్యాహ్నం 12.30 గంటలకి ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టి ఉండి ఇల్లు చిందరవందరగా ఉన్నదని లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని రెండు తులాల బంగారం ఆభరణాలు, 12 తులాల వెండి పట్ట గొలుసులు, 26 వేల రూపాయల నగదు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నఇట్లు సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య తంగళ్లపల్లి**



విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ సమీపంలోని కేంద్రీయ విద్యాలయము ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యాలయంలోని ప్రతి తరగతి గదిని పరిశీలించి 9వ తరగతి విద్యార్థులతో సంస్కృతం,హిందీ పాఠాలు చదివించారు.10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో లెక్కలు ఇచ్చి వారితో చేపించారు. 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్,8వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలోని పాఠ్యాంశమును బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన దేశం మొత్తం ఒకే విధంగా ఉంటుందని పోటీ పరీక్షలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరవుతున్నందున ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు అత్యున్నతమైన విద్యాభ్యాసన చేయాలని సూచించారు.పిల్లలకు సరైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయుల ను కలెక్టర్ ఆదేశిం చారు.జిల్లా కలెక్టర్ వెంట కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ క్రమశిక్షణ చర్యలు ఉల్లంఘించాడనే తొలగించాం

### - బీఆర్ఎస్ మండల అధ్యక్షులు: తాళ్లపల్లి శేఖర్ గౌడ్

**సూర్య - మానకొండూర్ :**
కొండపల్కల గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ గౌడ్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే పార్టీ నుండి సస్పెండ్ చేశామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. మానకొండూర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని కొండపల్కల గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ గౌడ్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని అందుకే పార్టీనుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు మండలంలోని అర్హులైన వారందరికీ అందాలనే సదుద్దేశంతోనే మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మహాధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ మహా ధర్నాని అడ్డుకోవాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మహిళలతో ధర్నా చేపట్టడం విడ్డూరమన్నారు.బీఆర్ఎస్ మహాధర్నాకు ప్రభుత్వ అనుమతి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అనుమతి లేకపోవడంతో పోలీసులు అరెస్టు చేసిన విషయం మండల ప్రజలు చూడడం జరిగిందన్నారు. అయితే కొండపల్కల మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ కు ఇల్లు మంజూర అయిందన్న విషయం సంతోషమే అయినప్పటికీ వాళ్ల భార్య పేరు మీద మంజూరైన ఇల్లు కోసం భర్త రావడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీనివాస్ కి ఇల్లు మంజూరైన అక్కసు బీఆర్ఎస్ పార్టీలో ఎవరికి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొంతమంది పేడ్ నాయకులు బీఆర్ఎస్ పై కావాలని ఉద్దేశంతో రోజుకో వార్త పెడుతూ శునకానందం పడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే కార్యాలయంలో నీ పేడ్ గ్యాంగ్ ను దూరం పెట్టి మండల ప్రజలు మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని హితువు పలికారు.ఈ మీడియా సమావేశంలో శాతరాజు యాదగిరి, పిట్టల మధు, అడప శ్రీనివాస్, ఎరుకల శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్,రమేష్,సందీప్, అమీరుల్లాఖాన్,తదితరులు ఉన్నారు.



# హమాలీ కార్మికులు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
జిల్లాలోని ఎస్డబ్ల్యుసి, సిడబ్ల్యుసి, ఎఫ్సీఐ గోదాములు మార్కెట్ యార్డులు రైల్వే గూడ్స్ షెడ్లు, రైస్ మిల్లులు, బజార్, వివిధ సంస్థలు స్థలాలలో బస్తా మోసే ప్రతి ఒక్క హమాలీ కార్మికుడు ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం అన్నాడి వెంకట్ రెడ్డి లు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి రైల్వే గుడ్ షేడ్, రాఘవపూర్ జిఎంఆర్ గోదాములను సందర్శించిన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం అన్నాడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా హమాలీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సంస్థలు, స్థలాలు, ప్రదేశాలలో పనిచేసే హమాలి కార్మికులు సుమారుగా 7 లక్షల వరకు ఉన్నారని, బరువులు - బస్తాలు మోస్తూ చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారని భద్రత భరోసా లేని హమాలీ కార్మికులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం హమాలి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రావిడెంట్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్, హమాలీ గుర్తింపు కార్డులు జారీచేసి ఆదుకోవాలని అన్నారు. బీహార్ వలస కార్మికులతో స్థానిక హమాలీ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని కాంట్రాక్టర్లు, యజమాన్యాలు స్థానిక హమాలీ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ బస్తా రేట్లలో కోతలు పెడుతూ బీహార్ వలస కార్మికులకు అరకొర వేతనాలు చెల్లించి పనులు చక్కబెట్టుకుంటున్నారని, దీనికి జిల్లాలోని రాణి అండ్ కో గోదాముల యాజమాన్యమే నిదర్శనమని అన్నారు. ఎండనక వాననక బరువులు బస్తాలు మోస్తున్న హమాలీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి రాష్ట్రవ్యాప్తంగా బస్తా కామన్ రేట్ విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జంగా సంపత్, రైల్వే గూడ్ షేడ్ హమాలి నాయకులు మోహన్, శ్రీశైలం, రవి, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, సంపత్, రాజ్ కుమార్, రాజేందర్ నాయకులు కామ భూమన్న, జిఎంఆర్ గోదాం నాయకులు చిప్ప రాజు, బొంగోని నరేష్, తిరుపతి గౌడ్, అధిక సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల, భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి.

## - ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగక్త దివస్

**సూర్య జగిత్యాల**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలమేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసుల ఆద్వర్యంలో వివిద పోలీస్ స్టేషన్ల పరిదిలో సైబర్ నేరాల నివారనే లక్ష్యం గా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ జాగక్త దివస్ అనే




కార్యక్రమం ద్వారా ఈ రోజు సైబర్ భద్రత తో పాటు ప్రస్తుత%శీ% ఓఎల్ఎక్స్ మోసాలు, ఏపీకే ఫైల్‌ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఫేక్ క్రిప్టో బిట్ కాయిన్, పిరమిడ్ ఎం.ఎల్.ఎమ్ డిజిటల్ అరెస్ట్ సైబర్ స్లేవరి సైబర్ ట్రాకింగ్, ఏపీకె ఫైల్‌ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యొక్క కార్యక్రమం లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.



## గ్రామపంచాయతీ ఉద్యోగుల జిల్లా జేఏసీ ఎన్నిక

**సూర్య - మానకొండూర్ :**

రాష్ట్రస్థాయి గ్రామపంచాయతీ ఉద్యోగుల పిలుపుమేరకు బుధవారం మానకొండూరు మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల జేఏసీ నూతన కమిటీని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ గౌరవ అధ్యక్షులుగా జేఏసీ గౌరవ అధ్యక్షులుగా వెంగళం కనకాచారి, అధ్యక్షులుగా బొల్లం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నర్సింగొజు శ్రీనివాస్, మారెళ్ళ రాజేష్, తాళ్లపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి రవి యాదవ్, జాయింట్ సెక్రటరీలు కోలాపురి రాజనరసయ్య,బుడిగె అంజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎండి ఫారుక్, వెన్నం సంపత్, కోశాధికారిగా దామోదర్ రెడ్డి, ఈసీ మెంబర్స్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లవేళలా కరోబార్ల సమస్యలపై పోరాటం చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు పూజలు

**సూర్య, చొప్పదండి**



సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండా లని చొప్పదండి పట్టణంలోని శివకేశవ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సభ్యులు డప్పు చప్పులతో చొప్పదండి పట్టణంలోని అన్ని దేవస్థానాలలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. సమృద్ధిగా వర్షాలు పడడంతో పాటు పాడిపంటలకు ఎలాంటి ఆటంకం లేకుండా దిగుబడులు వచ్చేలా దేవతలు చల్లగా చూడాలని ప్రతి ఏడాది రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని గ్రామ, కుల, ఇతర అన్ని ఆలయాలలో పూజలు చేస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం రైతులు ఒకేచోట వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అమరగొండ భీరయ్య, క్యాషియర్ పిట్టల భూమయ్య, అమరగొండ శ్రీనివాస్, పెద్దమనుషులు పెద్ది రవి ,గనివేని కుమార్, చేపూరి శీను, అమరగొండ సురేష్, పెద్ది ఆశాలు, పిట్టల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

**సూర్య , ఇల్లందకుంట**




ఇల్లందకుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శ్రీరాములపల్లి గ్రామంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఇందులో జనరల్ చెకప్ తో పాటుగా సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి జ్వరాల గూర్చి వివరించారు. అలాగే బయట నుంచి వచ్చే కలుషిత నిల్వ చేసిన ఆహారం తినడం వల్ల వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఎక్కడ నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ప్రతిరోజు తినక ముందు హ్యాండ్ వాష్ చేసుకుని తినాలని, హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి కూడా వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య, సిహెచ్ఓ శ్యామల, శ్రీనివాసు, రోజా రాణి, కవిత, ఉపాధ్యాయులు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం జవహర్లాల్ నాయక్ తండా గ్రామంలో ప్రభుత్వం దర్తీ అభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్, జన భగీరథ అభియాన్ పథకంలో భాగంగా ప్రత్యేక అధికారి అనిల్, కార్యదర్శి ప్రవీణ్ బుధవారం గ్రామసభ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వాజిద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ రాములు, ఎమ్మార్వో ముక్తార్ పాషా, అధికారులు శ్యామల, జయ, నర్సయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలలో గోరింటాకు వేడుకలు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని బొమ్మెన గ్రామంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో బుధవారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు కుమార్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. మన సాంప్రధాయాన్ని గుర్తు చేసే పండగలను నిర్వహించుకోవడం విద్యార్థులకు తెలియజేయడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబటి రవి,భోగ శ్రీధర్ కుమార్,రమేశ్, గాజుల సవిత, పూసల రాజేష్, జిందా వెంకటేశం, గుండా శ్రీనివాస్, డి జె అరుణ, అలిశెట్టి రమేశ్, సాయి రెడ్డి, శివ, ప్రశాంత్,శ్రావణి,రాజేశ్వరి, వర్ష, శిరీష,విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు.

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కొద్దిసేపు కాంగ్రెస్ పార్టీ పై చర్చించుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరికి పని చేయాలని ప్రకాష్ రెడ్డి అన్నారు. కలిసిన వారిలో కమాన్ పూర్ మండల కాళేశ్వర పుణ్యక్షేత్రం ముక్తేశ్వరం కమిటీ మెంబర్ బొంపల్లి రాజయ్య మరియు మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లూ కమాన్ పూర్ మాజీ వార్డ్ మెంబర్ పోతుల కుమార్ మర్యాదపూర్వకరంగా కలవడం జరిగింది.

## కొనసాగుతున్న పీరీల పండుగ వేడుకలు

### - ఆశుర్ ఖానా వద్ద అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలో మొహరం వేడుకలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం అన్నదాన దాత నగునూరి సరితసంతోష్ ( అమన్య శ్రీ) పద్మ గౌడ్ ఆధ్వర్యంలో అంగడి బజార్ పీరీల వద్ద మసీద్ దగ్గర అన్నదాన కార్యక్రమం చేయటం జరిగింది. పలువురికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మొహరం కమిటీ కమాన్ పూర్ వారికి %d% గ్రామ ప్రజలకు ధన్యవాదాలు అన్నదాన కార్యక్రమం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముజావర్ ఎస్ కె రఫిక్, పలిగిరి సత్యం, ఎస్కె ఫహీం, వెంకటేష్, నారగోని సరిత గౌడ్, మచ్చ అనిల్నీలం మధుకర్, పొన్నం సిద్ధార్థ, పొన్నం పవన్, హైదర్, పడాల సాయి గౌడ్, గడ్డం పరుశురాం గౌడ్, బుర్ర శ్రీహర్ష, గౌడ్మెరుగు దుర్గయ్య, వడ్లకొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా షాప్‌లను తొలగించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా, ట్రాఫిక్ విరుద్ధంగా బ్రిడ్జి కింద షాపు లను ఏర్పాటు చేసుకొని, షాప్ లను తెలరవకుండా ఉన్న షాపులను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఫ్రీ వెండింగ్ జోన్ పరిధిలో లేని చోట్లలో అక్రమంగా షాపులను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న షాపులను, వేరే వారి నుండి కిరాయికి షాప్ తీసుకొని, వాటిని తెరవకుండా ఎటువంటి అనుమతులు లేకుండా, ఎవరిని అడగకుండా షాపులను ఏర్పాటు చేసుకున్న వారి షాపులను తొలగించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ సహకరించాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆయన తెలిపారు. బ్రిడ్జి కింద వ్యాపారులు తాత్కాలింగా షాపును ఏర్పాటు చేసుకోకుండా సిమెంట్ తో నిర్మిస్తూ, శాశ్వతంగా ఏర్పాటు చేసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, టిపివో శ్రీధర్, టిపిబిఓ దీపిక, ఆర్ఐ భాస్కర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లు రామరాజు, రాజు, మాధవ్, రాజు లతో పాటు మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## పర్యావరణ్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ పోటీని హరిత్ ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. ఈనెల 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, జిల్లా జాతీయ హరితదళం కోఆర్డినేటర్ గూళ్ళ అంజన్ కుమార్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సిహెచ్. మల్లేష్, జిసిడివో కవిత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్

## - కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నిందితులను అరెస్టు చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.సీఐ వివరాలు తెలియజేస్తూ బుధవారంరూరల్ యస్.ఐ. పి.లక్ష్మా రెడ్డి తన సిబ్బందితో తీగలగుట్టపల్లి లోని రైల్వే గేట్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ పై కరీంనగర్ వైపు నుండి వస్తూ పోలీస్ వారిని చూసి వెనుకకు మలుపుకొని వెళ్ళుటకు ప్రయత్నించగా వెనుకాల ఉన్న పార్టీ, ముందు ఉన్న పార్టీ వారిని పట్టుకొని మోటార్ సైకిల్ ముందు కవర్ ను చూడగా అందులో మూడు కవర్ లలో ప్రభుత్వ నిషేదిత గంజాయి కనిపించింది. వెంటనే యస్.ఐ నిందితులు బందెల మణిదీక్షిత్ తండ్రి వినోద్ కుమార్, బుట్టిరాజారాం కాలనీ, కరీంనగర్, జపతి సిద్దార్థ




కిసాన్ నగర్.కరీంనగర్.., జువైనల్ చీదురు శశిధర్ తండ్రి జూలపల్లి గ్రామం, మండలం , పెద్దపల్లి జిల్లాలను పట్టుకున్నారని తెలిపారు. నిందితుడు మణిదీక్షిత్ గతంలో మరికొంతమంది తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము సీలేరు ప్రాంతం నుండి గంజాయి అక్రమంగా రవాణా చేస్తూ పెట్టుబడి నెల రోజులు జైలు కు కూడా వెళ్లి వచ్చినాడాని తెలిపారు .నిందితులు, జువైనల్ కూడా ఆంధ్రా, ఇతర ప్రాంతాల నుండి గంజాయి కొనుగోలు చేసుకొని వచ్చి ఎక్కువ ధరకు హమాలీలకు, స్టూడెంట్స్ కు అమ్ముతూ లాభాలు పొందుతున్నట్లు తెలిపినారు. వారి నుండి మొబైల్ ఫోన్స్ ని, మోటార్ సైకిల్ ను, గంజాయిని స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం కోర్ట్ కు పంపనైనది అని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు అలవాటులకు బానిసలు అవుతున్నారని, పిల్లలపై తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు పక్కదారి పట్టకుండా వారిని ఎప్పుడు గమనిస్తూ ఉండాలని, గంజాయి వల్లనా అనారోగ్యం బారిన పడుతారని, గంజాయి సంబందిచిన ఏదైనా సమాచారం ఉంటె ఇవ్వవచ్చని, మరేతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల విషయాలు ఉంటె తెలుపవచ్చునని వారి వివరాలు గోప్యముగా ఉంచుతామని తెలిపినారు.

---

## నగరంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని

# కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, పట్టణ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరిం కోరుతూ బిజెపి నాయకులు , మాజీ మేయర్ యదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పమేలా సత్పతి ని బిజెపి శ్రేణులు కలిసి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ నగరంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు విడుదల చేసి,నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగరపాలక సంస్థ పరిదిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని , నగరపాలక సంస్థ కు ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. దీంతో నగర వ్యాప్తంగా అభివృద్ధి కుంటుబడిపోయిందని , ఎక్కడి కక్కడ పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని, అందుకే జిల్లా కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. ముఖ్యంగా గత ఆరు సంవత్సరాల కాలంలో నగరంలో ఏమైనా అభివృద్ధి పనులు జరిగాయి అంటే అవి కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి



వచ్చిన నిధులతో మాత్రమేన్నారు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వం నుండి 8 వందల కోట్లు విడుదల చేయించడంతోనే స్మార్ట్ సిటీలో నగరం అభివృద్ధి చెందిం దని, పట్టణ రూపురేఖలు మారాయని చెప్పారు. అమృత్ 1,2 పథకం ద్వారా 279 కోట్లతో త్రాగు నీటికి సంబంధించిన పనులు గతంలో నగ రంలో పూర్తి చేయగా ప్రస్తుతం విలీన డివిజన్ల లో కొనసాగుతున్నాయన్నారు. 15 ఫైనాన్స్ 100 కోట్ల నిధుల నుండి నగరంలో గత ఆరు సంవత్సరాల కాలం పెద్ద ఎత్తున పనులు చేపట్టడం జరిగిందని , గత ఆరు సంవత్సరాల కాలంలో అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం రూపాయి ఇచ్చిన చరిత్ర లేదన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ ప్రజల కోసం సొంతంగా నిధులు పెట్టి అభివృద్ధి పనులు చేయలేని స్థితిలో ఉందన్నారు.నగరంలో వసూలు అయ్యే పన్నులు నగరపాలక సంస్థ వ్యవహారాలకే సరిపోతాయని , ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే స్థితిలో నగరపాలక సంస్థ లేదన్నారు. 2023 నుండి కరీంనగర్ నగరంలో దాదాపు 70 చోట్ల అప్పటి కాంట్రాక్టర్లు రోడ్లను తవ్వి వదిలి పెట్టి పోవడం వల్ల నగరంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వర్షకాలం వచ్చింది కాబట్టి పెండింగ్ లో ఉన్న పనుల వల్ల ప్రజలు చాలా ఇబ్బం దులకు గురవుతున్నా రని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 100 కోట్లు రూపాయలు గ్రాంటు రూపంలో నగరపాలక సంస్థ కు విడుదల చేయా లని , ప్రభుత్వం నుండి నిధులను విడుదల చేయించేలా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకోవాలని కోరారు. అధికారులే ప్రజల బాధలు సమస్యలను అర్థం చేసుకోవాలని నగరంలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకోవాలని బారతీయ జనతాపార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కరీంనగర్ పట్టణ సమస్యలు పరిష్కరించలేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ మాజీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# ఈ నెల నుండి లబ్ధిదారుల ముఖ ధృవీకరణ తప్పనిసరి

## - జగిత్యాల సిడిపిఓ మమత

**సూర్య జగిత్యాల**

ఈ నెల నుండి అంగన్వాడి సెంటర్లలో లబ్ధిదారుల ముఖ ధృవీకరణ తప్పనిసరి అని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. బుధవారం జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలోని జగిత్యాల అర్బన్ లోనీ అంగన్వాడి సెంటర్ లను సిడిపిఓ మమత సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఈ నెల నుండి పోషణ ట్రాకర్ లో లబ్ధిదారుల ఈ కేవైసి , ముఖ ధృవీకరణ తప్పనిసరి చేస్తూ పై అధికారులు ఆదేశాలు జారీ చెయ్యడం జరిగింది అని అన్నారు.దీనిని అనుసరించి





పట్టణంలోని అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ మమత సందర్శించి లబ్ధిదారుల ఫేస్ క్యాప్చర్ చేసినారు. ఈ సందర్శనలో పోషణ అభియాన్ జిల్లా కోర్డినేటర్ మధు పాల్గొని కొంత మంది లబ్ధిదారుల ఫేస్ క్యాప్చర్ చేసి కేవైసి చెయ్యడం జరిగింది. గర్భిణిలు, బాలింతలు, 6నెలల నుండి 5సంవత్సరాల పిల్లలకు ఈ నెల నుండి ఫేస్ క్యాప్చర్, ఈ కేవైసి చేయించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

---

# నకిలీ యాప్ లతో మోసపోవద్దు.

## - ఏఎస్ఐ రహీం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజలు నకిలీ యాప్ లతో మోసపోవద్దని కమాన్ పూర్ ఏ ఎస్ ఐ, రహీం అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ స్టాచు వద్ద ప్రజలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ లకు బయటి నుండి మెసేజ్లు వస్తున్నాయని అటువంటి మెసేజ్లు ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. వాట్సాప్ ద్వారా వచ్చే వాటిని క్లిక్ చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే సమాచారం ఇవ్వకూడదని పేర్కొన్నారు. నేడు బ్యాంకు పేరుతో ఎందరో మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి అడిగితే మాత్రం చెప్పకూడదని అన్నారు. నేడు సైబర్ క్రైమ్ లో పెరిగిపోయాయని సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సతీష్, సరిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బొమ్మన రాంబాయి, బాసని రాజగంగు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎఎంసి చైర్మన్ చిలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గల్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, తర్రె లింగం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ప్రజా ప్రభుత్వం మాది

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల:**

జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 99 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 28లక్షల 14వేల రూపాయల విలువగల చెక్కులను,86మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరైన 86లక్షల 9వేలరూపాయల విలువగల చెక్కులను పొన్నాల గార్డెన్స్ లో లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ అయ్యాయి. రైతు పక్ష పాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తాం.రాష్ట్రంలో అత్యధిక ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తా అన్నారు.సన్న బియ్యం ఉచిత కరెంట్ గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్ల రుణమాఫీ మహిళ సంఘాల ఆర్థిక చేయుత వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. రాష్ట్రంలోనే అత్యధిక గోదాం ల నిర్మాణం జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నాయి. జాబితా పూర్ లో 12కోట్ల తో నిర్మాణం. గోదాం ల నిర్మాణం తో రైతులకు లాభ సాటి ధర వచ్చే వరకు నిల్వ చేసుకోవచ్చు అని హమాలీ కూలీలకు చాలా ప్రయోజనం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్,నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం నారాయణ రెడ్డి చెరుకు జాన్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్

### - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

### - రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

**సూర్య-గోదావరిఖని**

పోలీసుల్లో దాగి ఉన్న నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభను వెలికి తీయడం, గుర్తించడంతో పాటు, వాటిని ఇంకా అభివృద్ధి పరిచేందుకు 'పోలీస డ్యూటీ మీట్' నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పోలీస్ డ్యూటీ మీట్ జరిగింది. ఈ పోలీస్ డ్యూటీ మీట్ ను ఇక్కడి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర




రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ త్వరలో జరగనున్న సందర్భంగా కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు, సిబ్బంది కి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. అలాగే యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్, పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగు తుందని చెప్పారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఇదే నెలలో వరంగల్‌లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వేసి గేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు ఇది చక్కటి అవకాశం అని చెప్పారు. పోలీసులు వారు చేసేటువంటి వృత్తిలో నైపుణ్యాలను ప్రద ర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించ డానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మెరుగు దలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందని చెప్పారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారం దరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరఫున, రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమం లో రామగుండం కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఏసీపీ చెల్పూరి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్‌లు, రామగుండం కమీషన రేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యాభివృద్ధిని పెంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య ఎలిగేడు**

విద్యార్థులు విద్యాభివృద్ధిని పెంచుకొని రాణిం చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సుల్తాన్ పూర్ ప్రభుత్వ పాఠశాలకు దాతలు అందించినఎలక్ట్రిక్ ఆటో, డైనింగ్ టేబుల్స్, డైరీలు ప్లేట్లను కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులను కల్పిసా మని విద్యార్థులకు కావలసిన స్పోర్ట్స్ యూనిఫా మ్‌లు సైకిళ్ళు బూట్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పించేందుకు ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. విద్యార్థుల రవాణా



సౌకర్యం కోసం స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సర్పంచ్ దివంగత తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థంగా అతని కుమారులు తానిపర్తి సత్యనారాయణరావు, తానిపర్తి రవీందర్ రావు, తానిపర్తి దామోదర్ రావు, తాని పర్తి మహేందర్ రావు, రంగారావు, వెంగళరావులు పాఠశాలకు రూ.4 లక్షల 15 వేల విలువగల ఎలక్ట్రిక్ ఆటో ను, 1977-78కి చెందిన పూర్వ విద్యార్థులు దుగ్యాల రవీందర్ రావు, తానిపర్తి సావిత్రి- సత్యనారాయణ రావు, కొత్తపల్లి దేవేందర్రావు, ఊర సూర్యమ్మ-కమలాకర్ రావు, పూర శ్రీని వాసరావుల రూ.2 లక్షల 16 వేల విలువగల 9 డైనింగ్ టేబుల్సు, కీర్తిశేషులు శివపల్లి వెంకటయ్య -వరమ్మ జ్ఞాపకార్థంగా ప్రాథమిక,ఉన్నత పాఠశా లల విద్యార్థులకు 200 ప్లేట్లు,200 రాగి గ్లాస్ లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పిడి సంతోష్ రెడ్డి డైరీలను విద్యార్థులకు బహుకరించగా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల ఎమ్మార్వో యాకయ్య, ఎంపీడీవో భాస్కరరావు, ఎంఈఓ నరేందర్ చారి, మాజీ సర్పంచ్ అర్షన పల్లి వెంకటేశ్వరరావు,గ్రామ సెక్రెటరీ, ఉపాధ్యా యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్‌లో విషాద ఛాయలు

### - నెలల వ్యవధిలోనే అన్నదమ్ములు మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కొద్ది నెలల వ్యవధిలోనే ఒకే ఇంటిలో అన్నదమ్ములు మృతి చెందడంతో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కాల్వ శ్రీరా పూర్ మండల కేంద్రానికి





చెందిన తూండ్ల దేవమ్మ-మధునయ్యలకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు రాజు, చిన్న కుమారుడు శ్రీనివాస్‌లు ఉన్నారు. కాగా తల్లిదం డ్రులు కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అందరిలాగా ఇద్దరు కుమారులను కూలి నాలి చేస్తూ ప్రయోజకులను చేయాలని చదివించారు. గత కొన్ని నెలల క్రితం చిన్న కుమారుడు శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు, పెద్ద కుమారుడు రాజు కు కొద్ది రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో ఆపరేషన్ చేసి స్టంట్‌లు వేశారు. హాస్పటల్ నుండి తిరిగివచ్చి ఇంటి వద్ద ఉంటున్నాడు. కాగా మంగళవారం తెల్లవారుజామున నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ క్రమంలో ఆరు నెల వ్యవధిలోనే చేతికందిన ఇద్దరు కుమారులు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రుల కన్నీటి పర్యంతం పలువురిని కలచి వేస్తుంది.ఎన్నో కలలుగని తమ కుమారులు పెద్దవారై వారిని పోషిస్తారని ఆశపడిన సమయంలోనే కళ్ళముందే తమ కుమారులు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రుల బాధ, ఆవేదన వర్ణనాతీతం. ఆ కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో కలిమిడిగా ఉండే అన్నదమ్ములు మృతి చెందడంతో కాలనీవా సులు కంటతడి పెట్టారు. రాజు ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు బుధవారం ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కన్నీటిపర్యంతమ య్యారు. పెద్ద కుమారుడు రాజుకు భార్య రేవతి,ఇద్దరు కుమారులు ఉన్నారు.

## కంది కట్కూర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ వారు బ్యాగ్స్ అందజేత

**సూర్య ఇల్లంతకుంట**




మండలంలోని కంది కట్కూరు లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ బాలాజీ నగర్ కరీంనగర్(డిస్ట్రిక్ 320జి) దశాబ్ది ఉత్సవాలు 2016-2025లో భాగంగా విద్యార్థులకు రూ.15 వేల విలువగల స్కూల్ బ్యాగ్స్ వితరణగా అందజేశారు.ఈ సం దర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి అధ్యక్షతన కొనసాగిన సమావేశంలో లయన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగం గా పాఠశాలలో హాస్పిటల్స్‌లో వివిధ రకాలుగా సహాయ సహకారాలు అం దించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనుమోజు రాజు, లయన్స్ క్లబ్ బాలాజినగర్ డిస్టిక్ 320జి ప్రతినిధులు లయన్ బద్దం మల్లారెడ్డి, జైపాల్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు...

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో గ్రామ దేవత అయిన పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య డప్పు చప్పుల మధ్య పోచమ్మ ఆలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. అంతకుముందు విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నూతనంగా సారగమ్మ ను తయారు చేసి బైండ్ల పూజారులతో గ్రామ కూడలిలో ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,విశ్వ బ్రాహ్మణులు పాల్గొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి వర్షాలు సంవృద్ధిగా కురిసి గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగోజీ భూమయ్య,ఉదారి నరసింహ చారి,బోగోజీ గంగాధర్ చారి,బ్రహ్మ ప్రసాద, మొగలోజీ లక్ష్మీ రాజం,మొగలోజీ గంగా చారి,అక్క పల్లి శంకరయ్య,రజనీకాంత్, సత్తయ్య, లక్ష్మణ్,హనుమండ్లు,సత్తయ్య,శేఖర్,ఆంజనేయులు,రమేష్ చారి,వీర భద్ర చారి, వెంకటేశం, లక్ష్మయ్య, రవి తదితరులు ఉన్నారు.

## జడ్పి హెచ్ ఏస్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు సహకారంతో 90 మంది విద్యార్థులకు ఆట దుస్తులు ఉచితంగా మండల విద్యాధికారి సి. హెచ్.శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, చక్కని క్రమశిక్షణతో, విలువ లతో కూడిన నడవడికను అలవర్చుకోవాలన్నారు.విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే గురువులు సూచించిన మార్గంలో నడవాలని, చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాల స్థాయిలో మొదటి, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి నగదు బహుమతిని ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మాట్లాడుతూ ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు గురించి మాట్లాడుతూ అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న మరియు పాఠశాల అభివృద్ధిలో భాగమైన ఇలాంటి వ్యక్తులను పిల్లలు మార్గదర్శకంగా ఉపయోగించు కోవాలని జీవితంలో మీరు కూడా మంచి స్థానాల్లో ఉండాలని సూచిం చారు. ఆట దుస్తులు అందించిన వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలు పుతూ,శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ప్రవీణ్, సుల్తానా, మల్లారెడ్డి, శంకరయ్య, రమాదేవి, రాజ్కుమార్, సాంబయ్య, సదానందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పాషా ఊపిరి...

## - చిన్నతనం నుండి కాంగ్రెస్ అభిమాని - కార్యకర్త నుండి అధ్యక్షుడిగా...

## - పదేళ్లు బిఆర్ఎస్ పై పోరాటం..- ఆయన సేవలు అధిష్టానం గుర్తించేనా..?

**సూర్య, మెట్‌పల్లి:-** కాంగ్రెస్ పార్టీ అంటే ఆయనకు చిన్ననాటి నుండి అభిమానం. కాంగ్రెస్ పార్టీని తన ఊపిరిగా మార్చుకొని పార్టీ కోసం పనిచేసే వ్యక్తి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం నచ్చకపోవడంతో ఇతర పార్టీ వైపు చూసిన గుండె నిండా కాంగ్రెస్ ఉండడంతో ఐదవై రోజులకే స్వంత గూటికి చేరి హస్తం జెండాను భుజం పై ఎత్తుకొని ప్రాణం పోయేవరకు కాంగ్రెస్ పార్టీ తన ఊపిరి అంటూ ముందుకు సాగుతున్నాడు. మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా.ఆయన పేరు చెబితేనే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అని జనాలు చెప్పుకునేలా బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చెరగని ముద్రను వేసుకున్నాడు..

### - బలహీనతలో బలం..

కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తగా ఉన్న మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతున్న సమయంలో 2012 లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. అప్పటి నుండి బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వ పాలన పై పోరాటం ప్రారంభించాడు. యువతకు ఉద్యోగాలు, రైతు, ఆర్టీసీ కార్మికుల, విద్యార్థుల సమస్యల పై తనదైన శైలిలో పోరాటం చేశాడు. అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరిపాలన, పట్టణ అభివృద్ధి పై ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేసి. పాషా పోరాటం చేస్తేనే పనులు అవుతాయి అనే విధంగా వార్తల్లో నిలిచాడు.దీంతో కాంగ్రెస్ పార్టీ బలహీన పడింది అనుకున్న సమయంలో పాషా వలన మళ్ళీ బలం చేకూరుతుందని అప్పటి అధికార పార్టీ నేతలు మాట్లాడుకునే విధంగా నిలిచాడు.

### - అర్ధరాత్రి పోలీస్ నిర్బంధాలు...

బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ, ఇతర యూనియన్ సంఘాల నాయకులు ప్రభుత్వంపై పోరాటానికి ఎలాంటి పిలుపునిచ్చిన పట్టణంలో పోలీసులకు మొదటగా పాషా నే గుర్తుకు వచ్చేది దీంతో అర్ధరాత్రులు పాషా పోలీసుల నిర్బంధానికి గురై రాత్రంతా పోలీస్ స్టేషన్ లోనే గడిపేవాడు.ఇలా పదేండ్ల పాటు నిర్బంధాలకు కేసులకు భయపడకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు పాషా అహర్నిశలు పని చేశాడు.

### - సమస్యల పరిష్కారం కోసం




### దీక్షలు..

పట్టణంతో పాటు, రాష్ట్రం లో, దేశంలో నెలకొన్న సమస్యల పై పాషా దీక్షలు చేపట్టి సమస్యల పరిష్కారం కోసం పోరాడేవాడు. పట్టణంలో మైనార్టీ ఉర్దూ మీడియం పాఠశాల, షాదిఖానా నిర్మాణం కోసం నిరహార దీక్ష చేపట్టి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా పోరాటం చేశాడు. అంతే కాకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులపై ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి సంచలనాన్ని సృష్టించాడు. ఆయన చేసిన దీక్షకు కాంగ్రెస్ నేతలు ఇతర యువజన సంఘాలు హర్షం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి..

### - కాంగ్రెస్ అధిష్టానం ఆయనను గుర్తించేనా..?

కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడిగా ఉండి పార్టీ ప్రతిష్ట కోసం పోరాటం చేసిన పాషా..మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు లకు సన్నిహితుడిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తగిన గుర్తింపునిస్తే పార్టీ మరింత ముందుకుసాగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.








# 11వ శతాబ్దంలోనే పరమశివున్ని భూమి మీదకు తీసుకొచ్చిన మడేలేశ్వర స్వామి

## - రజక సంఘం బోనాల ఉత్సవాల్లో జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగేల్లి సాంబయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ** 11వ శతాబ్దంలో పరమశివుని భూమ్మీదికి తీసుకురావడానికి పరమ భక్తుడైన మడేలేశ్వర స్వామి దీక్ష చేపట్టారని తెలిపారు. రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీలో రజకుల ఆరాధ్య దైవం మర్యాద ఈశ్వర స్వామి బోనాలు జరుపగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ.. పరమశివుడు మడేలేశ్వర స్వామి భక్తికి మెచ్చి ఈయన నా ప్రియ భక్తుడు అని అన్నారని, అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో ఆషాడ మాసంలో ఆనవాయితీగా వస్తున్నటువంటి బోనాల పండుగ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ బోనాల పండుగ జాతర సెంటనరీ కాలనీలోని జండా చౌరస్తా నుండి కాలనీలోని పురవీధుల గుండా భారీ భక్తజనం తోటి ఊరేగింపుగా.. డిజె సౌండ్ తోటి రామ్ నగర్ లోని మడేలేశ్వర స్వామి గుడికి చేరుకున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఇక్కడ గతంలో ఉన్నటువంటి మడేలేశ్వర స్వామి ఆలయాన్ని అదేవిధంగా ఇక్కడున్న ధోబీఘట్లను కొంతమంది కూల్చివేశారని, అప్పుడు కూడా ఈ ధోబీ ఘాట్ల నిర్మాణానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబే ఇప్పించారని, మళ్లీ కూల్చివేసిన స్థలంలోనే రజకులకు దోబీఘాట్లతోపాటు, మడేలేశ్వరాలయం, రజక కమ్యూనిటీ హాలు, నిర్మాణానికి తమవంతుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో పునర్నిర్మిస్తామని వారు రజక సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీలో రజక సంఘం నాయకులు పున్నం సమ్మయ్య, బండి మొండయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బోనాల ఉత్సవాలు ఎంతో ఆకట్టుకున్నాయని. రజకుల కుల దైవం ఈశ్వర అంశ అయిన మడేలేశ్వర స్వామికి ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో బోనాలు, ఉత్సవాలు నిర్వహించి వన భోజనాలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. కార్యక్రమం అనంతరం రజక సంఘం నాయకులైన పెండ్యాల మహేష్ ను, నాగెల్లి సాంబయ్యను, ధర్మల రాజయ్యను, నల్లూరి లింగయ్యను, రజక సంఘం నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం, జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శులు నల్లూరి లింగయ్య, కొత్తపల్లి రాయమల్లు, పెదపల్లి జిల్లా రజక విద్యార్థి విభాగం అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు దర్మల రాజయ్య, సెంటినరీ కాలనీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, దురిసెట్టి రవి,చెలికట్ల మల్లేష్, కొదురుపాక భీమయ్య,ఉల్లంగుల రాజయ్య, పున్నం మణి, మిన్నపురం ఓదెలు, కొత్తపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు వేసిన పంటలను తప్పకుండా నమోదు చేసుకోవాలి.

## - మండల వ్యవసాయ అధికారి. సురేష్ రెడ్డి.

**సూర్య, ఇల్లంతకుంట.** రైతులు వానకాలం వేసిన ప్రతి పంట'లను తప్పకుండా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.సురేష్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు.వరి (సన్న, దొడ్డు రకం)లను, పత్తి, మొక్క జొన్న, కూరగాయలు, కంది పంటలను, వరి వేసే రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసే కేంద్రాల్లో విక్రయించుకోవడానికి,కంది మార్క్ ఫెడ్ లో, పత్తి సి సి ఐ లో విక్రయాలకు ఇబ్బందులు ఎదుర్కోకుంటా వుండేందుకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకం కు పంట నమోదుచేసుకోని సహకరించగలరని ఏవో కోరారు.

# మొక్కలు నాటుదాం వృక్షాలుగా పెంచుదాం

**సూర్య, సెంటినరీ కాలనీ** మొక్కలు నాటి వృక్షాలుగా పెంచుదామని పెద్దపల్లి లైన్స్ క్లబ్ ఎలైట్ మాజీ అధ్యక్షుడు కొంకటి శ్రీనివాస్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా నాయకురాలు దీపం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 100 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ హాజరై ప్రతి ఒక్కరూ తమ ఇంట్ల పరిధిలో మొక్కలు నాటుకొని కాపాడాలని పేర్కొన్నారు. మొక్కలు నాటితే వృక్షాలుగా మారి కాలుష్యం నివారించిన వారం అవుతామని అన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగిపోయిందని నేటి మొక్కలు రేపటి వృక్షాలుగా మారుతాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా ఒక్కొక్క మొక్క నాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ కారోబార్ బర్ల భూమయ్య ఏఎన్ఎం మెటల్ దా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తమకు సహకరించాలని ఆమె కోరారు.

# బిజెపి నూతన ప్రభారీలు నియామకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ కార్యనిర్వాహణ ప్రభారీగా పెద్దపల్లి నియోజకవర్గంలోని మండలాలకు చెందిన పలువురిని నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.పెద్దపల్లి మండలానికి జంగా చక్రధర్ రెడ్డి, సహప్రభారిగా పర్స సమ్మయ్య, సుల్తానాబాద్ మండలానికి కామినేని రాజేందర్, ఓదెల మండలానికి కొమ్ము తిరుపతి, జూలపల్లి మండలానికి ఠాకూర్ రామ్ సింగ్, కాల్వ శ్రీరాంపూర్ గర్రెపల్లి నారాయణస్వామి, ఎలిగేడు కంకణాల జ్యోతి బస్సు, పెద్దపల్లి మున్సిపాలిటీ పల్లె సదానందం, సహప్రభారిగా హౌటమ్ నరసింగము, సుల్తానాబాద్ మున్సిపాలిటీ కడారి అశోకు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ నూతన కమిటీ పెద్దపల్లి నియోజకవర్గ మండలాల పరిధిలో అన్ని గ్రామాల్లో పర్యావరణాన్ని పెంపొందించుటకు పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించి పార్టీ అభివృద్ధి తోడ్పడుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# అక్రమాలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య,చొప్పదండి** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామపంచాయతీని జిల్లా కలెక్టర్ పమీల సత్పతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను, జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అందులోని వసతులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను, పరిశుభ్రతను పర్యవేక్షించి కొన్ని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాజగోపాల్ ఎంపీ ఓ,హౌసింగ్ ఏఈ సుప్రియ,నాయబ్ తహసిల్దార్, డాక్టర్ వెంకటరమణ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ సజిదా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధ్వానంగా రామేశ్వర్ పల్లి ప్రధాన రహదారి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. మండల కేంద్రం నుండి రాజంపేట మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతుండగా, గ్రామం దాటిన తర్వాత రోడ్డు వేసిన కాంట్రాక్టర్ మండల కేంద్రం నుండి మాత్రం గత రెండు నెలలుగా బిటి రోడ్డు వేయకపోవడంతో వర్షాకాలం కావడంతో



రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కాలినడకన వచ్చే వారు కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా మండల కేంద్రం నుండి గ్రామం వరకు బీటీ రోడ్డు ను వెంటనే వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి మండల కేంద్రం నుండి రాజంపేట వరకు బిటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్ మొదటగా మండల కేంద్రం నుండి రామేశ్వర్ పల్లి గ్రామంలో పనులు చేపట్టకుండా గ్రామం దాటిన తర్వాత బీటీ రోడ్డు పనులు ప్రారంభించాడని, గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ




అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి చెప్పారు. మొదటగా గ్రామంలో బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని విన్నపించిన పట్టించుకోకుండా రెండు నెలలు గడుస్తున్న నిర్మాణ పనులు చేపట్టాక పోవడంతో గ్రామస్తులతోపాటు ఇతర గ్రామాల ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారికి ఏదైనా అయితే సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యత వాయించాలని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు

# ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణం

**- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని**



ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ లో డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న దిలీప్ కుమార్ బేగంపేట బ్రాంచ్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం సాయంత్రం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మేనేజర్ ఉదయశ్రీ, సంఘ పాలకవర్గ సభ్యులు, బ్యాంకు, సంఘ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సత్కరించారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ దిలీప్ గత నాలుగేళ్లలో బ్యాంకు ఖాతాదారులకు, సంఘ సభ్యులకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. దిలీప్ కుమార్ సంఘ సభ్యులకు, రైతులకు రుణాల బట్వాడాలో తక్షణం స్పందించి త్వరిత గతిన రుణాలు ఇచ్చేవారని అతని సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్,బ్యాంక్ డిఈ శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు పోత రాజు సతీష్ కుమార్, వసంత, బ్యాంక్, సహకార సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల గనిని సల్లగా సూడమ్మా తల్లి

**-ఘనంగా పోచమ్మ బోనాల కొలుపు**



**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల గనిలో బుదవారం ఘనంగా పోచమ్మ బోనాల కొలుపు ఘనంగా జరిగింది. శ్రీ శక్తిమాత దేవాలయంలో ఆషాడ మాస బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రసాద వితరణ, సహపంక్తి భోజనాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడెం.జనార్ధన్, మేనేజర్ సునీల్, సేఫ్టీ ఆఫీసర్ రమేష్ , వెంటిలేషన్ ఆఫీసర్ కటకం.కమలాకర్, వెల్ఫేర్ ఆఫీసర్ మధు, గుర్తింపు సంఘము పిట్ సెక్రెటరీ. ఇప్ప.గంగాధర్, ప్రాతినిధ్య సంఘం అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శర్వన్,టీబీజీకేస్. ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, సీ. ఐ.టీ.యూ పిట్ సెక్రెటరీ డి. రవి కుమార్, బీ.ఎంజెడ్ పిట్ సెక్రెటరీ క్రిష్ణ, హెచ్.ఎం.ఎస్ పిట్ సెక్రెటరీ రాజశేఖర్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఆ ఉపాధ్యాయుడు.. ఆదర్శం

**-కుమారున్ని ప్రభుత్వ స్కూల్లో చేర్పించిన కడారి నవీన్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తన కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచాడు మడిపల్లి కాలనీ ప్రధానోపాధ్యాయులు కడారి నవీన్. కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన కడారి నవీన్ మడిపల్లి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక స్కూల్లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు, అదేవిధంగా తన భార్య కడారి సుమలత మల్యాల గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్నారు. కడారి నవీన్– సుమలత కుమారుడు సాయి చందన్ ను కాల్వ శ్రీరాంపూర్ జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో పదవ తరగతిలో చేర్పించి అడ్మిషన్ తీసుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పలుమార్లు అధికారులు, ప్రజలు సూచిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన మెరుగైన విద్య అందుతుందని అందుకు నిదర్శనమే మా కుమారుడు సాయి చందన్ ను శ్రీరాంపూర్ ప్రభుత్వ హైస్కూల్లో చేర్పించామని ప్రధానోపాధ్యాయుడు నవీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన టీచర్ నవీన్ దంపతులను పలువురు అభినందించారు.

# తారురోడ్ల పైకి కేజీ వీల్స్ ట్రాక్టర్లు వస్తే జరిమానా

**- కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ ట్రాక్టర్లతో తారు రోడ్ల పైకి వస్తే జరిమానా విధిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు అన్నారు. బుధవారం తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ట్రాక్టర్ యజమానులతో తహసిల్దార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులతో మాట్లాడుతూ కేజీ వీల్స్ ట్రాక్టర్లతో తారు రోడ్ల పైకి వస్తే మొదటిసారి రూ 5 వేల జరిమాన, రెండోసారి రూ 10 వేల జరిమాన, మూడోసారి రూ 20 వేల జరిమానా విధిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో తారు రోడ్ల పైన ప్రయాణిస్తే రోడ్లు తొందరగా పాడవుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ తో తారు రోడ్లపైకి రావద్దని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ జరిమాన విధిస్తామని, మండలంలోని ట్రాక్టర్ యజమానులు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఏవో నాగార్జున. డిటి గర్రెపల్లి శంకర్, ట్రాక్టర్ యజమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-కొప్పుల ఎంపీడీవో శ్రీనివాస్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ కొప్పుల శ్రీని వాస్ అన్నారు. మండల ంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వన మహో త్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవా లన్నారు. గ్రామాల్లో వర్షపు నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ తయారు చేసి వేయాలన్నారు. అలాగే దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రీవినెన్స్, రోడ్లపై ట్రాక్టర్లు కేజీ వీల్స్ తిరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ ఫయాజ్ అలీ, ఏపీవో రమేష్ బాబు , జేఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ఏఈ గారు...ఇటువైపు ఒకసారి చూడండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ గారు ఒకసారి రత్నాపూర్ గ్రామంలోని దళిత కాలనీలో వేసిన సీసీ రోడ్డు వైపు చూడాలని దళితులు కోరుతున్నారు. ఇటీవల



ఈజీఎస్ పనుల కింద ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది.కాగా ఈ రోడ్డుకు ఇరువైపులా సైడ్ బర్మల్ పోయకపోవడంతో వర్షపు నీరు భారీగా చేరింది. పలుమార్లు మట్టి పోయించాలని ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం. దీంతో రెండు పక్కన భార్య వరద నీరు చేరి బురద నీరుగా మారి దోమలకు నిలయంగా మారింది. దీనికి తోడు దుర్వాసన వెదజల్లుతుంది.

# అధికారుల అలసత్వంతో మంచినీటి సరఫరాకు అంతరాయం

**సూర్య, వీణవంక**

అధికారుల అలసత్వంతో మంచి నీటి బావిలో నీరు ఉన్న సరఫరాకు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్న దుస్థితి వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ప్రతిరోజు ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్న గత మూడు రోజుల నుండి అధికారుల పర్యవేక్షణ లోపం, అలసత్వంతో నీటి సరఫరా జరగడం లేదు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇక్కడ ఎదుర్కొంటున్నారు. రోజువారి దినచర్యలో భాగంగా నీటి పాత్ర కోకొల్లలు. తక్షణమే ఇబ్బందులను అధికారులు గుర్తించి నీటిని సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. కాగా రెడ్డిపల్లి పంచాయతి కార్యదర్శి బి. నరేష్ ని వివరణ కోరగా మిషన్ భగీరథ మెయిన్ పైపు లైను కిష్టంపేట వద్ద రిపేర్ కావడం, అలాగే గ్రామంలోను మంచినీటి బావి వద్ద మోటర్ కాలిపోవడంతో గ్రామ ప్రజలకు నీటిని అందించలేకపోతున్నామని తెలిపారు. బుధవారం నుంచి నీళ్లు వస్తున్నాయని అని తెలిపారు.

# దుర్గాభవానీ అమ్మవారికి అలచంత మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని అలచంత మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.